



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 188 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 14 మార్చి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :188 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 14 MARCH 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## వారిని అంతం చేస్తున్నా



### ఇరాన్‌కు మరోసారి డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

**పెన్ పవర్ డెస్క్:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్‌కు హెచ్చరికలు జారీ చేశారు. అమెరికా అధ్యక్షుడిగా వారిని అంతం చేస్తున్నానని ట్రంప్ వ్యాఖ్యానించారు. మతిచ డిన నేతలకు ఈరోజు ఏం జరుగుతుందో మీరే చూస్తారని అన్నారు. ఇరాన్ నౌకాదళం ఇప్పటికే కనుమరుగయ్యిందని, ఇక వైమానిక దళం కూడా ఉండదని

మిగతా 2లో

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్‌జే దొర కన్నుమూత

**పెన్ పవర్ డెస్క్:**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్‌జే దొర (82) కన్నుమూశారు. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమిం చడంతో, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. హెచ్ జే దొర కొంతకాలంగా కిడ్నీ సమస్యల తో బాధపడుతున్నారు. ఆయన క్రమం తప్పకుండా డయాలసిస్ చేయించుకుంటున్నారు. ఉదయం హైదరాబాద్ లోని నిమ్స్ లో డయాలసిస్

మిగతా 2లో



## పిఠాపురంలో ఫ్లెక్సీ చిచ్చు...

### సీఎం ఫోటో చిన్నదిగా ఉండటంపై వర్మ ఆగ్రహం



**పెన్ పవర్ డెస్క్:**సీఎం చంద్రబాబుకు అవమానం జరిగిందంటూ టీడీపీ నేత, పిఠాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎస్వీఎస్ఎన్ వర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోటో చిన్నదిగా ఉందంటూ, వర్మ తీవ్ర అసంతృప్తి వెలిబుచ్చారు.పిఠాపురం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికుల కోసం ఒక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వర్మ, వేదికపై ఉన్న ఫ్లెక్సీని గమనించి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు చిత్రాన్ని చిన్నదిగా ముద్రించి అవమానించారని ఆయన ఆరోపించారు. "ముఖ్యమంత్రికి గౌరవం లేని చోట నేను కూర్చోలేను" అని మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వేదిక ఎక్కకుండానే అక్కడి నుంచి వెనుదిరిగారు. బయటికి వచ్చిన తర్వాత

మిగతా 2లో

## బడి భోజనంలో తేడాలొస్తే కఠిన చర్యలు

### మంత్రి నారా లోకేశ్ సీరియస్ వార్నింగ్



**పెన్ పవర్ డెస్క్:**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం విషయంలో రుచి, శుచి, నాణ్యత లేదా పోషక విలువలు తగ్గితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా హెచ్చరించారు. అపర అన్నపూర్ణమ్మ డొక్కా సీతమ్మ పేరుతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకంపై కుట్రలు చేసినా, నిర్లక్ష్యం వహించినా ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలుపై విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఆయన ఫోన్‌లో సమీక్ష నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం తారక రామానగర్‌లోని మండల పరిషత్ పాఠశాలలో భోజనం బాగాలేదంటూ ఆ స్కూల్ హెడ్మాస్టర్ జాన్ స్వయంగా విద్యార్థులను తప్పుదోవ పట్టించి, సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసిన ఘటనపై అధికారులు మంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన లోకేశ్, ఇలాంటి కుట్రపూరిత ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని సూచించారు. మన పిల్లలకు పెట్టే భోజనంపై ఎంత శ్రద్ధ తీసుకుంటామో, ప్రభుత్వ బడుల్లోని పిల్లల విషయంలో అంతకంటే ఎక్కువ

మిగతా 2లో

# ముగిసిన ఏపీ క్యాబినెట్ భేటీ...

### రాష్ట్రంలో భారీగా భూ కేటాయింపులు... పరిశ్రమలు, విద్యాలయాలకు పెద్దపీట



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జల జీవన్ మిషన్, పోలవరం ప్రాజెక్టు పనుల వేగవంతం, కడప స్టీల్ ప్లాంట్‌కు భూ కేటాయింపులు, గిరిజన రైతులకు సబ్సిడీలు, మహిళల కోసం హాస్టళ్లు వంటి అనేక ముఖ్యమైన ప్రతిపాదనలను ఆమోదించారు. సమావేశం అనంతరం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు కేబినెట్ నిర్ణయాలను వెల్లడించారు.

**భూ కేటాయింపులపై కీలక నిర్ణయాలు**

రాయలసీమ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు పరిధిలోని పలు గ్రామాల్లో 424.45 ఎకరాల ప్రభుత్వ భూమిని జేఎస్‌డబ్ల్యూ స్టీల్ సంస్థకు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.21.30 కోట్ల చెల్లింపుపై ఈ భూమిని ఏపీఐఐసీకి బదలాయించనున్నారు. రెండేళ్లలో ప్లాంట్ ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

వీటితో పాటు కిమ్స్ ఆసుపత్రికి 2 ఎకరాలు, సంబంధిత ట్రస్టుకు 23 ఎకరాలు, తుళ్లూరు ఎడ్యుకేషన్ సొసైటీకి 3 ఎకరాలు పరిహారంగా కేటాయించారు. బాపట్ల జిల్లాలో లగ్జరీ రిసార్టుల కోసం ఏపీ టూరిజం అథారిటీకి 17 ఎకరాలు, చిత్తూరు జిల్లాలో పర్యాటక అభివృద్ధికి 20 ఎకరాలు, నెల్లూరులో ఈఎస్ఐసీ ఆసుపత్రి నిర్మాణానికి ఎకరం భూమిని కేటాయించారు. ముత్తుకూరులో సింగపూర్ కంపెనీ సీఎస్ఆర్ నిధులు రూ.20 కోట్లతో నిర్మించనున్న ఆసుపత్రి కోసం 86 సెంట్ల భూమిని నామమాత్రపు ధరకు ఇచ్చేందుకు నిర్ణయించారు.

**గిరిజన రైతులకు 100 శాతం సబ్సిడీ**

దాత్రి ఆభా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్‌లో భాగంగా 8 గిరిజన జిల్లాల్లోని అటవీ హక్కు పత్రాలు (ఎఫ్ఆర్ఏ) ఉన్న రైతులకు ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. 'పర్ డ్రాప్ మోర్ క్రాప్' పథకం కింద డ్రిప్ ఇరిగేషన్‌పై 100 శాతం, స్ప్రింక్లర్లపై 90 శాతం సబ్సిడీని శాచురేషన్ పద్ధతిలో అందించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కొండ ప్రాంతాల్లో సాగు చేసే గిరిజనులకు నీటి వనరుల సమస్యను అధిగమించి, అధిక దిగుబడులు సాధించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను 54 శాతానికి పెంచుకోవడం వల్లే ఇది సాధ్యమైందని మంత్రి వివరించారు.

**నీటి కాలుష్య నివారణ చట్టానికి ఆమోదం**

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 'నీటి కాలుష్య నివారణ, నియంత్రణ సవరణ చట్టం-2024'ను రాష్ట్రంలోనూ అమలు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ కొత్త చట్టం ప్రకారం, చిన్న చిన్న ఉల్లంఘనలకు

మిగతా 2లో

## ఏపీలో రూ.47 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత



**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ మాదకద్రవ్యాల తయారీపై డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) భారీ కొరడా ఝుళిపించింది. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి పారిశ్రామిక వాడలో ఎన్‌డీపీఎస్ చట్టం-1985 పరిధిలోకి వచ్చే సైకోట్రోపిక్ పదార్థమైన అల్ప్రజోలంను రహస్యంగా తయారు చేస్తున్న ఓ ఫ్యాక్టరీ

మిగతా 2లో



## ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో భారీ పేలుడు

**పెన్ పవర్ డెస్క్:**ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో భారీ పేలుడు చోటుచేసుకుంది. పాలస్తీనాకు మద్దతుగా భారీ ఎత్తున నిర్వహిస్తున్న 'కుద్స్ డే' ర్యాలీలో ఊహించని విధంగా తీవ్ర విస్ఫోటనం సంభవించింది. ఇజ్రాయెల్ సైన్యం బహిరంగంగా హెచ్చరికలు జారీ చేసిన కొద్దిసేపటికే ఈ ఘటన జరగడం గమనార్హం. దాడికి ముందు ఇజ్రాయెల్ సైన్యం తమ అధికారిక పెర్షియన్ (ఫార్సీ) సోషల్ మీడియా ఖాతా ద్వారా మూడు మ్యాప్‌లను పంచుకుంది. టెహ్రాన్‌లోని చహర్రా-ఇ వెలియాస్ర్, మేయ్దాన్-ఇ తౌహిద్, విల్లాస్ ప్రాంతాలను ఎరుపు రంగుతో మార్క్ చేసింది. ఈ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు వెంటనే సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని, త్వరలోనే దాడులు జరుగుతాయని చాలా స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసింది.ఈ హెచ్చరికలు వెలువడిన కొద్ది సమయానికే, టెహ్రాన్ యూనివర్సిటీ వైపు వెళుతున్న కుద్స్ డే ర్యాలీ సమీపంలో

మిగతా 2లో

## ఎల్‌పీజీ కొరత.. గ్యాస్ గోడౌన్ల వద్ద బారులు

**పెన్ పవర్ డెస్క్:**ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఎల్పీజీ కొరత వినియోగదా రులను ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పటికే బెంగళూరు, ముంబై, ఢిల్లీ, హైదరాబాద్ తదితర నగరాల్లో వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా హోటళ్లు, రెస్టారెంట్లు తాత్కాలికంగా మూతపడ్డాయి. వంట గ్యాస్ కొరత కారణంగా గృహ వినియోగదారులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వంట గ్యాస్ ఇళ్ల వరకు రావడానికి రోజుల సమయం పడుతుండటంతో వినియోగదారులు వివిధ ప్రాంతాల్లో గ్యాస్ గోడౌన్ల వద్దకు వచ్చి క్యూ కడుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులో,

మిగతా 2లో



## అమరావతిలో బిట్స్ పిలాని ఏఐ క్యాంపస్..

### ప్లాన్లను పరిశీలించిన మంత్రి నారా లోకేశ్




**పెన్ పవర్ డెస్క్:**ఏపీ రాజధాని అమరావతిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించతలపెట్టిన బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (BITS) పిలాని 'ఏఐ ప్లస్ క్యాంపస్' నిర్మాణ ప్లాన్లను రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేడు పరిశీలించారు. ఉండవల్లిలోని నివాసంలో బిట్స్ ప్రతినిధులు సిద్ధార్థ బెనర్జీ, ఎన్.చెన్నవీర్, బీఎస్ సహాని మంత్రి నారా లోకేశ్ ను కలిసి క్యాంపస్ నిర్మాణ ప్రణాళికలను వివరించారు. నిర్మాణ ప్లాన్లను, డిజైన్లను ప్రదర్శించారు.ఈ సందర్భంగా బిట్స్ ప్రతినిధులు మాట్లాడుతూ, రెండు దశల్లో 7 వేల మంది విద్యార్థులకు విద్యనందించేలా ఈ క్యాంపస్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. రానున్న ఐదేళ్లలో దీనిపై రూ.1,000 కోట్ల

మిగతా 2లో

## ఏపీ ప్రభుత్వంపై మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించిన పేర్ని నాని



**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ఈరోజు సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, శాంతిభద్రతలపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు. హెరిటేజ్ సంస్థకు రాయితీలు ఇస్తున్నారంటూ మండిపడ్డారు.రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను 'అప్పుల మంత్రి'గా

మిగతా 2లో

## హిడ్మాను చిత్రహింసలకు గురి చేసి చంపేశారు



**పెన్ పవర్ డెస్క్:**మాజీ మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ (తిప్పిరి తిరుపతి) లొంగిపోయిన సంగతి తెలిసిందే. ఆయుధాలను వదిలేసి ఆయన జన జీవన స్రవంతిలో కలిసిపోయారు. ఆయన ఈరోజు ఒక మీడియా ప్రతినిధితో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. హిడ్మా లొంగిపోతానని చెప్పినప్పుడు తాము వారించామని, అయితే

మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

### భూమాత జీవనాడులు జీవనదులు

భూగ్రహ జీవనాడులగా జీవనదులు భూమాత ఉపరితలంపై నిరంతరం పారుతూనే ఉన్నాయి. నదులు ప్రవహించే జలాలు మాత్రమే కాదు, భూమండల గుండె సవ్వడులు. ఈ పుణ్య నదులు ధరణికే ప్రాణమిచ్చే వరాలు. పృథ్వీపై నెలకొన్న సహజ నదులు దేవుడిచ్చిన అపూర్వ వరప్రసాదాలు. జీవనదులు బిలియన్ల మానవాళికే కాదు సకల జీవకోటికి అవసరాలకు తాగు నీటిని, ఆహారాన్ని, జీవనోపాధులను కల్పిస్తున్నాయి. నదీ తీరాలు మానవ వికాస కేంద్రాలు, ఆవాస క్షేత్రాలు. ప్రపంచవ్యాప్త జీవవైవిధ్య పునరుద్ధరణతో పాటు సంరక్షణ భాధ్యతలను తీసుకుంటున్నాయి. సువిశాల భారత దేశ పుణ్య భూమిపై ప్రవహిస్తున్న గంగా, గోదారి, యమున, నర్మద, సింధు, మహానది, కావేరి లాంటి జీవనదులు దేవతలుగా పూజించబడుతున్నాయి. ఏ దేశంలోనైనా నదులు జీవకోటికి తాగు నీటిని ఇవ్వడమే కాకుండా వ్యవసాయం, పరిశ్రమలు, ఉపరితల రవాణా రంగాలకు ఊపిరిగా నిలుస్తున్నాయి. నీటి ప్రాధాన్యాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఇటీవల 'జల శక్తి మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చేసి పలు నదీ పరిరక్షణ చర్యలను తీసుకుంటున్నాయి. గత ఐదు దశాబ్దాలుగా మంచి నీటి వనరుల్లో జీవించే జీవరాశుల్లో దాదాపు 83 శాతం వరకు కనుమరుగా అయ్యాయని తెలుస్తున్నది. నేటి డిజిటల్ యుగంలో మారుతున్న జీవనశైలి, జీవన విలువల నడుమ నదుల పరిరక్షణ యజ్ఞానికి అనేక అవాంతరాలు ఎదురవుతున్నాయి. నదీ జలాల కాలుష్యం, పారిశ్రామిక వ్యర్థాల తల నొప్పి, నదీ జలాల దుర్వినియోగం, అర్థరహిత డ్యామ్‌ల నిర్మాణం, జలాల అక్రమ తరలింపు, వాతావరణ ప్రతికూల మార్పులు, స్వార్థానికి నదీమతల్లిని వెన్నుపోటు పొడవడం, అక్రమ మైనింగ్, అడవుల నరికివేత, ఆహార అభద్రత, ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం, నదీ జలాల పరిరక్షణ చట్టాల ఉల్లంఘనలు లాంటి కార్యకలాపాలతో నదులు పలుచబడడం లేదా నదీ జలాలు గరళ కేంద్రాలుగా మారడం కొనసాగుతున్నది. నదీ జలాల పరిరక్షణ, పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేయడానికి ప్రజా చైతన్య కార్యక్రమాల నిర్వహణకు 1997 నుంచి ప్రతి ఏట 14 మార్చిన ప్రపంచవ్యాప్తంగా "అంతర్జాతీయ నదుల పరిరక్షణ చర్యల దినం" లేదా "ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఆక్షన్ ఫర్ రివర్స్" వేడుకలను నిర్వహించడం జరుగుతున్నది. 2026 అంతర్జాతీయ నదుల పరిరక్షణ చర్యల దినం ఇతివృత్తంగా "మన నదులు, మన భవిష్యత్తు" అనబడే అంశాన్ని గత కొన్ని సంవత్సరాలకు నిర్ణయించి ప్రచారం నిర్వహించుట జరుగుతోంది. నీటి కాలుష్య కట్టడి, నీటిని వ్యాపారంగా మార్చే ప్రైవేట్ రంగాల రెక్కలు విరవడం, నదీ జలాల దుర్వినియోగాలను అరికట్టడం, వ్యర్థాలను నదుల్లో కలుగకుండా అడ్డుకట్ట వేయడం, శుద్ధ జలాల సంరక్షణ, నదీ తీరాల దురాక్రమణలను వ్యతిరేకించడం, వాటర్ షెడ్ నిర్మాణాలు చేపట్టడం, నదుల జీవ వైవిధ్యాలను కాపాడడం లాంటి చర్యలు తీసుకోవడం ద్వారా నదుల పునరుద్ధరణ జరిగి పూర్వపు శుద్ధ జలాలు తిరిగి జర జరా వాగులై, ఏరులై, నదులై పల్లపు ప్రదేశాల వైపు నవ్వుతూ ప్రవహిస్తాయి. భూమిని ఒక పవిత్ర సహజ పుట్టినిల్లుగా చూసుకోవడం మనందరి కనీస కర్తవ్యం. నదుల పరిరక్షణతో సుస్థిరాభివృద్ధి ముడిపడి ఉంటుంది. ప్రపంచ మానవాళి ఐక్యతతో మానవ హారం పడితేనే నదుల పునర్వైభవం సుసాధ్యం అవుతుంది. నదుల పరిరక్షణ అంటే మానవాళినా మనుగడను కాపాడుకోవడమే అని భావించాలి. కాలుష్య నదీ జలాలు మానవ, జీవకోటి ఉనికికే పెను ప్రమాదాలని గుర్తుంచుకోవాలి. అంతర్జాతీయ నదుల పరిరక్షణ చర్యల దినం వేదికగా నదీ జలాల శుద్ధి, అక్రమ డ్యామ్‌ల నిర్మాణాలను వ్యతిరేకించడం, విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు, నదుల అంశంలో పోటీల నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు లాంటివి పెద్ద ఎత్తున నిర్వహించి రాబోయే తరానికి సరైన తాగు నీటి వనరులను అమూల్య బహుమతులుగా అందిద్దాం, నదీమతల్లులకు నిత్యం ప్రణమిల్లుదాం.

# ముగిసిన ఏపీ క్యాబినెట్ భేటీ...

- మొదటి పేజి తరువాయి

విధించే జైలు శిక్షలను తొలగించి, వాటి స్థానంలో జరిమానాలు మాత్రమే విధిస్తారు. ఈ చట్టాన్ని ఆమోదించడం ద్వారా రాష్ట్రంలోని కాలుష్య నగరాలకు 'నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం' కింద కేంద్రం నుంచి నిధులు పొందేందుకు, పరిశ్రమలపై ఫీజుల భారం తగ్గించుకునేందుకు వీలు కలుగుతుంది.

**ఉద్యోగినుల కోసం 'సఖీ నివాస్' హాస్టళ్లు**

మిషన్ శక్తి పథకం కింద రాష్ట్రంలో ఉద్యోగాలు చేసే మహిళల కోసం 'సఖీ నివాస్' పేరుతో 30 వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లను ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. సురక్షితమైన వసతితో పాటు, చిన్న పిల్లలున్న తల్లుల సౌకర్యార్థం ఈ హాస్టళ్లలో క్రెష్ (శిశు సంరక్షణ కేంద్రం) సదుపాయాన్ని కూడా కల్పిస్తారు. ఉద్యోగినులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో హాస్టల్ నిర్వహణకు 8 మంది సిబ్బందిని అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియమిస్తారు.

**వ్యాపారులకు జీఎస్టీ ట్రైబ్యునల్స్**

జీఎస్టీ సంబంధిత వివాదాల పరిష్కారాన్ని సులభతరం చేసేందుకు, వ్యాపారులకు సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం అన్ని అప్పీళ్లను విజయవాడలోనే విచారిస్తుండటంతో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీన్ని నివారించేందుకు విశాఖపట్నం, తిరుపతి, విజయవాడలలో మూడు అప్పిలేట్ ట్రైబ్యునల్ కార్యాలయాలను నోటిఫై చేసేందుకు కేబినెట్ ఆమోదించింది. దీనివల్ల కేసులు త్వరగా పరిష్కారమై రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం కూడా సకాలంలో అందుతుంది.

**జల జీవన్ మిషన్‌కు భారీగా నిధులు**

ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన జల జీవన్ మిషన్ (జేజేఎమ్) పథకం గడువు ముగిసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వ చొరవతో కేంద్రం దానిని 2028 వరకు పొడిగించింది. ఈ నేపథ్యంలో, వివిధ పథకాల కింద నిధులు సమకూర్చుకుని రూ.9,355 కోట్ల విలువైన ఏడు భారీ ప్రాజెక్టులకు మంత్రివర్గం పరిపాలన ఆమోదం తెలిపింది. అలాగే, తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న 3000 నివాస ప్రాంతాలకు రూ.1,814.71 కోట్లతో తాగునీటి పనులు చేపట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టుల ద్వారా 76 మండలాల్లోని 65 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది.

**కొత్తగా కేంద్రీయ విద్యాలయాలు**

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఊతమిస్తూ మూడు కొత్త కేంద్రీయ విద్యాలయాల (కేవీ) ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం రాఘవాపురంలో 5 ఎకరాలు, ఏలూరు జిల్లా నూజివీడులో 7 ఎకరాలు, శ్రీకాకుళం జిల్లా పలాస మండలం పురుషోత్తపురంలో 5 ఎకరాల చొప్పున భూమిని కేంద్రీయ విద్యాలయ సంఘటన్‌కు కేటాయించారు. బదిలీలపై వచ్చే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలతో పాటు స్థానిక విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం దీని ముఖ్య ఉద్దేశం.

**పోలవరం పనుల వేగవంతానికి ఆమోదం**

రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పనులను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. కాంట్రాక్ట్ గడువు జూన్ 2027 వరకు ఉన్నప్పటికీ, పనులను త్వరగా పూర్తి చేసే లక్ష్యంతో మూడో గ్యాంట్రీ క్రేన్‌ను ఏర్పాటు చేసేందుకు అంగీకరించింది. ప్రాజెక్టులో లైనింగ్ పనులతో పాటు, సుదీర్ఘకాలం పనులు నిలిచిపోవడం వల్ల దెబ్బతిన్న రాతి పొరల వద్ద భద్రతా చర్యలు చేపట్టనున్నారు. ఈ అదనపు పనుల కోసం ప్యాకేజీ-63ఏ కు రూ.23.47 కోట్లు, ప్యాకేజీ-64ఏ కు రూ.24.51 కోట్ల అదనపు వ్యయానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పార్థసారథి వివరించారు.

# ఏపీలో రూ.47 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత

- మొదటి పేజి తరువాయి

గుట్టు రట్టు చేసింది. 'ఆపరేషన్ వైట్ హ్యామర్' అనే కోడ్‌నేమ్‌తో మార్చి 11, 12 తేదీల్లో నిర్వహించిన ఈ మెరుపు దాడుల్లో సుమారు రూ.47 కోట్ల విలువైన 237 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుని, ఇద్దరు కీలక నిందితులను అరెస్ట్ చేసింది.

పక్కా ఇంటెలిజెన్స్ సమాచారంతో డీఆర్ఐ అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు. రసాయనాల తయారీ యూనిట్ ముసుగులో పూర్తిస్థాయి పారిశ్రామిక వసతులతో అల్ప్రజోలం తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఫ్యాక్టరీ ప్రాంగణంలో జరిపిన సోదాల్లో రూ.47 కోట్ల విలువైన 237 కిలోల అల్ప్రజోలంతో పాటు, 800 కిలోలకు పైగా కీలక ముడి పదార్థాలు, 2,860 లీటర్ల వివిధ రసాయనాలు స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు రియాక్టర్లు, డ్రైయర్లు, సెంట్రిఫ్యూజ్ వంటి భారీ పారిశ్రామిక పరికరాలను సీజ్ చేసినట్లు డీఆర్ఐ ఓ ప్రకటనలో తెలిపింది. ఇది వ్యవస్థీకృతంగా, పెద్ద ఎత్తున జరుగుతున్న అక్రమ తయారీ కేంద్రమని అధికారులు నిర్ధారించారు. ప్రాథమిక విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి. రసాయన, ఫార్మా రంగంలో 20 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న ఓ కెమిస్ట్ ఈ అక్రమ దందాకు సూత్రధారిగా వ్యవహరించినట్లు తేలింది. అతడికి మరో వ్యక్తి సహకరిస్తూ హైదరాబాద్‌లో ముడి పదార్థాల సేకరణ, తయారైన డ్రగ్స్ పంపిణీ బాధ్యతలను

చూసుకునేవాడు. వీరిద్దరూ అల్ప్రజోలం అక్రమ తయారీ కోసమే ఈ ఫ్యాక్టరీని అద్దెకు తీసుకున్నారని అధికారులు గుర్తించారు. ప్రస్తుతం ఈ ఇద్దరు సూత్రధారులను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'నషా ముక్త్ భారత్ అభియాన్'లో భాగంగా డీఆర్ఐ తన నిఘాను పటిష్ఠం చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా ఎనిమిది రహస్య డ్రగ్ తయారీ కేంద్రాలను ఛేదించినట్లు అధికారులు తెలిపారు. మాదకద్రవ్యాల ముప్పు నుంచి సమాజాన్ని కాపాడేందుకు కట్టుబడి ఉన్నామని డీఆర్ఐ పునరుద్ఘాటించింది.

## ఎల్‌పీజీ కొరత.. గ్యాస్ గోడౌన్ల వద్ద బారులు

- మొదటి పేజి తరువాయి

జనగాం జిల్లా రఘునాథపల్లిలో వంట గ్యాస్ కోసం ప్రజలు సిలిండర్లతో బారులు తీరారు. మూడు రోజుల క్రితం గ్యాస్ బుక్ చేసుకున్నప్పటికీ రాలేదని వరుసలో నిలబడిన వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పిఠాపురంలో ఫ్లెక్సీ చిచ్చు...

- మొదటి పేజి తరువాయి

టీడీపీ నాయకులపై వర్మ మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఫొటో గురించి ముందే చూసుకోవాలి కదా... పార్టీలో ఉంటూ ఏం చేస్తున్నారు? అంటూ ఆగ్రహం వెలిబుచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న నాయకుడి ఫొటో రెవెన్యూ స్టాంప్ అంత చిన్నదిగా వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని పార్టీలకు అతీతంగా అందరూ గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మొన్న సంక్రాంతి సంబరాల్లోనూ ఇలాగే జరిగిందని అన్నారు. దాదాపు ఐదారుసార్లు ఇటువంటి పరిణామాలు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఇవాళ పారిశుద్ధ్య కార్మికుల శిక్షణ కార్యక్రమంలో తాను వేదిక ఎక్కినా, కార్యకర్తలు ఊరుకోలేదని వర్మ వెల్లడించారు.

# అమరావతిలో బిట్స్ పిలాని ఏఐ క్యాంపస్..

- మొదటి పేజి తరువాయి

పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించారు. దేశంలోనే తొలి ఏఐ క్యాంపస్‌గా దీనిని తీర్చిదిద్దుతున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతకు అనుగుణంగా అత్యాధునిక టెక్నాలజీతో దీనిని నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. క్యాంపస్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, రోబోటిక్స్ వంటి కోర్సులతో పాటు వ్యవసాయం, వాతావరణం, ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన కోర్సులను కూడా ప్రవేశపెట్టనున్నట్లు వివరించారు. పర్యావరణహితంగా గ్రీన్ బిల్డింగ్, పునరుత్పాదక ఇంధన విధానాలతో నిర్మాణం చేపడుతున్నామని, పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్లాన్లను పరిశీలించిన మంత్రి లోకేశ్ సంతృప్తి వ్యక్తం చేశారు. క్యాంపస్ నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రారంభించాలని వారికి సూచించారు.

# బడి భోజనంలో తేడాలొస్తే కఠిన చర్యలు

- మొదటి పేజి తరువాయి

జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పథకం అమలులో పారదర్శకత, నాణ్యత పెంచేందుకు మంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. భోజనం సిద్ధమయ్యాక, విద్యార్థులకు వడ్డించడానికి ముందుగా ప్రతిరోజూ ఒక టీచర్ తప్పనిసరిగా రుచి చూడాలని, నాణ్యతను నిర్ధారించాలని స్పష్టం చేశారు. పథకంలో సమూల మార్పుల కోసం, రాష్ట్రవ్యాప్తంగా యుద్ధ ప్రాతిపదికన సెంట్రలైజ్డ్ కిచెన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచేందుకు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. వారానికి ఒకరోజు స్థానిక ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలోని ఏదో ఒక పాఠశాలను సందర్శించి, పిల్లలతో కలిసి భోజనం చేయాలని కోరారు. దీనివల్ల లోటుపాట్లుంటే వెంటనే సరిదిద్దుకోవడానికి వీలవుతుందని అభిప్రాయపడ్డారు. భోజనం నాణ్యతపై తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను, ఫిర్యాదులను నేరుగా 'లీప్' యాప్ ద్వారా తెలియజేయవచ్చని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. వ్యక్తిగత లేదా రాజకీయ ప్రయోజనాల కోసం పథకంపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# హిడ్మాను చిత్రహింసలకు గురి చేసి చంపేశారు

- మొదటి పేజి తరువాయి

పోలీసుల ట్రాప్‌లో పడి ఆయన ప్రాణాలు కోల్పోయారని దేవ్‌జీ అన్నారు. హిడ్మాది వంద శాతం బూటకపు ఎన్‌కౌంటర్ అని, ఆయనను చిత్రహింసలకు గురిచేసి చంపేశారని ఆయన ఆరోపించారు. 'ఆపరేషన్ కగార్' సమయంలో బస్వరాజు చేసిన విజ్ఞప్తిని కేంద్రం పట్టించుకోకపోవడం వల్లే ప్రతిఘటన అనివార్యమైందని, ఆ పోరాటంలోనే బస్వరాజును కోల్పోయామని వెల్లడించారు. మరోవైపు, అగ్రనేత గణపతి గురించి స్పందిస్తూ.. 2023లో జరిగిన కేంద్ర కమిటీ సమావేశంలో ఆయనను చివరిసారిగా చూశానని, ఆ తర్వాత ఆయనతో సంబంధాలు లేవని దేవ్‌జీ స్పష్టం చేశారు. సమాజంలో దోపిడీ రూపం మార్చుకుందే తప్ప తొలగిపోలేదని... దోపిడీ ఉన్నంత కాలం ఉద్యమం కొనసాగుతుందని ఆయన వ్యాఖ్యానించారు. మావోయిస్టు పార్టీపై నిషేధాన్ని ఎత్తివేసి, జైళ్లలో ఉన్న వారిని రాజకీయ ఖైదీలుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజకీయ పదవుల కోసం తాను ఎన్నికల్లో పోటీ చేయబోనని, చట్టం పరిధిలోనే ఉండి ప్రజా సమస్యలపై పోరాడతానని దేవ్‌జీ ప్రకటించారు.

## ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో భారీ పేలుడు

- మొదటి పేజి తరువాయి

పెద్ద శబ్దంతో పేలుడు సంభవించింది. పవిత్ర రంజాన్ మాసం చివరి శుక్రవారం సందర్భంగా పాలస్తీనాతో సంఘీభావం తెలుపుతూ ఇరాన్ ప్రజలు ఈ నిరసనలు చేపడుతుంటారు. పేలుడు దెబ్బకు ఆకాశంలోకి దట్టమైన పొగలు ఎగిసిపడటంతో జనం ప్రాణభయంతో పరుగులు తీశారు.

ప్రస్తుతం ఈ ఘటనలో ఎంతమంది ప్రాణాలు కోల్పోయారు, ఎంతమంది గాయపడ్డారు అనే దానిపై ఇరాన్ ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. సంఘటనా స్థలంలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న తరుణంలో.. ఇజ్రాయెల్ ముందస్తు హెచ్చరికలు చేసిన వెంటనే ఈ పేలుడు జరగడం పశ్చిమాసియాలో మరింత ఆందోళనను రేకెత్తిస్తోంది.

# వారిని అంతం చేస్తున్నా

- మొదటి పేజి తరువాయి

హెచ్చరించారు. క్షిపణులు, డ్రోన్లు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని ఆయన అన్నారు.

ఇప్పటికే వారి నాయకులు తుడిచిపెట్టుకుపోయారని అన్నారు. అక్కడి పాలకులు 47 ఏళ్ళుగా అమాయకులను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. అందుకే అగ్రరాజ్యం అధ్యక్షుడిగా వారి అంతు చూస్తున్నానని ట్రంప్ అన్నారు. ఇదిలా ఉండగా, అమెరికాకు చెందిన రీఫ్యూయలింగ్ విమానం కేసీ-135 ట్యాంకర్ ఉత్తర ఇరాక్‌లో కుప్పకూలింది. ఈ ఘటనలో నలుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం సమయంలో విమానంలో ఆరుగురు ఉన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, ఘటనకు దారి తీసిన చర్యలపై దర్యాప్తు చేస్తున్నామని అమెరికా మిలిటరీ సెంట్రల్ కమాండ్ తెలిపింది.

## ఏపీ ప్రభుత్వంపై మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించిన పేర్ని నాని

- మొదటి పేజి తరువాయి

అభివర్ణించిన పేర్ని నాని, ప్రభుత్వం అప్పుల విషయంలో పచ్చి అబద్ధాలు చెబుతోందని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ పక్కా ఆధారాలతో నిజాలు మాట్లాడారని, వాటిని అబద్ధమని నిరూపించే దమ్ము ప్రభుత్వానికి ఉందా అని సవాల్ చేశారు. ఇప్పటికే ప్రభుత్వం రూ. 3.27 లక్షల కోట్ల అప్పు చేసినట్లు జీవోలు ఉన్నాయని, కానీ అప్పులు కేవలం లక్ష కోట్లేనని తప్పుడు లెక్కలు చెబుతున్నారని మండిపడ్డారు. ఈ లెక్కలపై వారం రోజుల్లోగా స్పష్టత ఇవ్వాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిని డిమాండ్ చేశారు. తప్పుడు లెక్కలపై కేంద్రానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

రాష్ట్రంలో మహిళలపై అకృత్యాలు పెరుగుతున్నాయని, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మహిళను వేధిస్తే చర్యలు తీసుకోకపోగా, తిరిగి ఆమెపైనే కేసులు పెట్టడం దుర్మార్గమని విమర్శించారు. మహిళలను వేధిస్తే అదే వారికి చివరి రోజు అన్న చంద్రబాబు మాటలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. అలాగే హాస్టళ్లలో పిల్లలకు సరైన భోజనం అందడం లేదని, మైలవరం స్కూల్ ఘటనలే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ ప్రత్యేక విమానాల్లో విదేశాలకు వెళ్లి క్రికెట్ చూస్తున్నారని, ఆయనకు విద్యార్థుల కష్టాలు పట్టడం లేదని అన్నారు. హెరిటేజ్ సంస్థ అప్‌గ్రేడ్ కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలంట అంటూ ధ్వజమెత్తారు. కరెంటు బిల్లుల్లో కూడా రాయితీలు కల్పిస్తున్నారని పేర్ని నాని ఆరోపించారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు నియామకంపై కూడా ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అక్రమ సంబంధాల ఆరోపణలు ఉన్న వ్యక్తికి పవిత్రమైన టీటీడీ పదవి ఎలా ఇస్తారని నిలదీశారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్‌జే దొర కన్నుమూత

- మొదటి పేజి తరువాయి

చేయించుకుని ఇంటికి వెళ్లారు. ఆ తర్వాత ఆయన బాత్రూంలో పడిపోయినట్టు తెలుస్తోంది. హెచ్‌జే దొర తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు నిమ్స్ కు తరలించారు. అత్యవసర చికిత్స అందించినప్పటికీ డాక్టర్ల ప్రయత్నాలు ఫలించలేదు. 1965 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన హెచ్‌జే దొర శ్రీకాకుళం జిల్లాకు చెందినవారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో డీజీపీగా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా ఆయన విశేష సేవలు అందించారు. ముఖ్యంగా, రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాదాన్ని (నక్సలిజం) అణచివేయడంలో కీలక పాత్ర పోషించి గుర్తింపు పొందారు. సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్‌గా,

సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్‌గానూ జాతీయ స్థాయిలో పలు ఉన్నత పదవులు చేపట్టారు. దొర 1996లో డీజీపీగా ప్రమోషన్ పొందారు. ఆయన తన సుదీర్ఘ వృత్తి జీవితానుభవాలతో 'జర్నీ త్రూ టర్బ్యులెంట్ టైమ్స్' పేరుతో ఆత్మకథను కూడా రచించారు.

# డ్వాక్రా సభ్యులను సన్మానించిన మునిసిపల్ కమిషనర్




**పెన్ పవర్, సాలూరు మార్చి 13:** సాలూరు మున్సిపాలిటీ మహిళ సాధికారత డ్వాక్రా సభ్యులను సాలూరు మున్సిపల్ కమిషనర్ రత్న కుమార్ శుక్రవారం సాయంత్రం సన్మానించారు. ఈనెల 8 నుండి 14వ తేదీ వరకు మున్సిపాలిటీ పరిధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని రత్నకుమార్ అన్నారు. మహిళలు చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న మహిళలను గుర్తించి సన్మానించామని తెలిపారు. ప్రభుత్వం నుండి డ్వాక్రా సభ్యులకు బ్యాంకు వస్తున్న రుణం వృధా చేయకుండా ఉపాధి నిమిత్తం ఖర్చు పెడుతున్న మహిళలను అభినందించారు. అదేవిధంగా మన వీధి మన బాధ్యత కార్యక్రమాన్ని మహిళలు ముందంజలో ఉండాలన్నారు. తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రముగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ ప్రసాదు, సానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు,

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# మాడుగులలో రూ.1.75 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం



దేవరాపల్లి పార్క్ ప్రారంభం, కే.కోటపాడులో కళ్యాణ మండపానికి భూమిపూజ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 13 :**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధికి అత్యంత ప్రాధా న్యత ఇస్తున్నామని వీఎమ్ఆర్డిఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ తెలిపారు. మాడుగుల నియోజక వర్గం పరిధిలోని దేవరాపల్లి, కే.కోటపాడు మం డలాల్లో సుమారు రూ.1.75 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయ న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ పాల్గొన్నా రు.ఈ సందర్భంగా ప్రణవ్ గోపాల్ మాట్లాడు తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు సూచనల మేరకు వీఎమ్ఆర్డిఏ పరిధిలోని అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో మౌలిక సదు పాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మాడుగుల నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూ ర్తి సూచనల మేరకు వీఎమ్ఆర్డిఏ తరఫున సుమారు రూ.1.76 కోట్ల నిధులు కేటాయించా మని పేర్కొన్నారు.దేవరాపల్లి గ్రామంలో సుమా రు రూ.76 లక్షల వ్యయంతో రెండు ఎకరాల విస్తీర్ణంలో ప్రజలకు ఉపయోగపడేలా ఆధునిక సౌకర్యాలతో పార్క్‌ను అభివృద్ధి చేసినట్లు తెలి పారు. పిల్లల ఆటపాటల కోసం ప్రత్యేక ఏర్పా ట్లు చేయడంతో పాటు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని జాగింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టామని చెప్పారు. అలాగే కే.కోటపాడు మండలంలో సామాజిక అవసరాల కోసం సుమారు రూ.1 కోటి వ్యయంతో కళ్యాణ మండపం నిర్మాణాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతమైన మాడుగుల నియోజకవర్గానికి వీఎమ్ఆర్డిఏ నుంచి అభివృ ద్ధి నిధులు రావడం శుభపరిణామమని అన్నా రు. ఇందుకు వీఎమ్ఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపా ల్, మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్‌లకు నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పట్టణీకరణ దిశగా వీఎమ్ఆర్డిఏ పలు చర్యలు చేపడుతోం దన్నారు. ధన సంపదతో పాటు విజ్ఞాన సంపద కూడా సమాజ అభివృద్ధికి అవసరమని పేర్కొ న్నారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు భవి ష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేప డతామని తెలిపారు. అలాగే పార్కుల నిర్వహ ణపై స్థానిక సంస్థలు ప్రత్యేక దృష్టి పెట్టాలని, వాటిని ఆర్థికంగా స్వయం సమృద్ధిగా తీర్చిది ద్దాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వీఎమ్ఆర్డిఏ ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్ భవానీ శంకర్, డీఎఫ్ఓ శిరీష, కార్యనిర్వహక ఇంజనీర్ రాంబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారు లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీఎమ్ఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, ఎమ్మెల్యే బండారు సత్య నారాయణ మూర్తి, మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ కలిసి దేవరాపల్లి గ్రామంలో రూ.76 లక్షలతో నిర్మించిన పార్క్‌తో పాటు పార్క్ ఆవర ణలో నిర్మించిన సామాజిక భవనాలను ప్రారం భించారు. అనంతరం కే.కోటపాడులో రూ.1 కోటి వ్యయంతో నిర్మించనున్న కళ్యాణ మండ పం నిర్మాణానికి భూమిపూజ చేశారు.

# అధికారులు నిర్లక్ష్యంతో నిలిచిన పెదగంగవరం-నరమామిడిగొంది రహదారి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మార్చి 13**:మండలంలో ధారకొండ పంచాయతీ పెదగంగవరం నుంచి నరమామిడిగొంది వరకూ చేపట్టిన రహదారి నిర్మాణం కేవలం అధికారులు నిర్లక్ష్యంతోనే నిలిచిపోయిందని నరమామిడిగొంది వాసులు ఒక ప్రకటనలో తెలిపారు. 2019లో పెదగంగవరం పాఠశాల నుంచి నరమామిడిగొంది వరకూ రహదారి నిర్మాణంకు నిధులు విడుదలయ్యావని, ఈ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఏదో పనులు ప్రారంబించి చేతులు దులుపుకున్నారని, అప్పటి నుంచి పనులు ఏమాత్రం పురోగతి లేదని, మరలా పది రోజులు క్రితం కాంట్రాక్టర్‌కు చెందిన మనుష్యలు వచ్చి మట్టి పనులు చేసి వెళ్లిపోయారని నరమామిడిగొంది వాసులు పేర్కొన్నారు. అసలు పనులు ప్రారంబించి ఇన్నాళ్లు ఊరుకున్న కాంట్రాక్టర్‌పై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని వారు ప్రశ్నించారు. కేవలం అధికారులు నిర్లక్ష్యంతోనే పనుల్లో జాప్యం జరుగుతుందని, ఎన్నో దశాబ్దాలుగా ఈ రహదారి గురించి ఎదురు చూస్తున్నామని, రోజులు గడుస్తున్నా ఈ రహదారి నిర్మాణం జరగడం లేదని నరమామిడిగొంది వాసులు ఆవేదన వ్యక్తం చేసారు. అధికారులు తక్షణం స్పందించి కాంట్రాక్టర్‌ను మార్చి వేరే కాంట్రాక్టర్‌కు మార్పించి ఈ రహదారి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని వీరు అధికారులను కోరుతున్నారు.

# బినామి ఆస్తులతో ప్రభుత్వ రాయితీలు రద్దు.

## కొండకాపుల భూముల్లో నూతన నిర్మాణానికి పంచాయతీ అధికారులు అండ దండాలు...?


**అరకులోయ పెన్ పవర్ 13**:బినామీల ఆస్తులతో అమాయక గిరిజనుల ప్రభుత్వ రాయితీలు రద్దు కావచ్చు అని, పలువురు హెచ్చరిస్తున్నారు. కొండకాపుల భూములు క్రయవిక్రాయాలు జరుగుతూ ప్రభుత్వ అనుమతి లేని నూతన నిర్మాణాలు నిర్మిస్తున్నారని నూతన నిర్మాణాలన్నిటికీ పంచాయతీ అధికారుల అండ దండాలు స్థానిక పాలకుల ప్రోత్సహంతో అనుమతి లేని బినామీ అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారని పలువురు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.,అరకులోయ మండలం పద్మాపురం పంచాయతీ ఎండపల్లి వలస గ్రామంలో బినామి నిర్మాణదారులదే రాజ్యం. ప్రభుత్వం అనుమతి లేకుండా కొండకాపుల భూములను క్రయవిక్రయాలు జరుపుతున్నారని స్థానిక గిరిజనులు ఆరోపిస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.అరకులోయ మండలం పద్మాపురం గ్రామపంచాయతీ ఎండపల్లి వలస గ్రామంలో రైల్వే క్వార్టర్స్ వసతి గృహాల ఎదురుగా ప్రధాన రహదారికి అనుకుని అక్రమ బినామీ నిర్మాణం నిర్మిస్తున్నారని స్థానిక గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అరకులోయ మండలం ఓ సర్పంచ్ అండదండలతో అక్రమ బినామి నిర్మాణం నిర్మిస్తున్నారని స్థానిక గిరిజనుల ఆరోపిస్తున్నారు.ఓ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ వత్తాసు పలుకుతున్నారని, ఓ వార్డు మెంబర్లు బినామీ నిర్మాణానికి ప్రోత్సహిస్తున్నారని స్థానికులు గగోలు పెడుతున్నారు. ఎండపల్లి శ్యామల అనే మహిళ అక్రమ నిర్మాణానికి గ్రామపంచాయతీ అధికారుల ప్రోత్సహం, స్థానిక పాలకుల అండతండాలతో అక్రమ నిర్మాణం చేపడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అలాగే ఎండపల్లి శ్యామల నూతన నిర్మాణం ఆనుకొని గతంలో వార్డ్ మెంబర్ పేరుతో డూప్లెక్స్ బహుళ అంతస్తుల నిర్మాణం ఒక ప్రముఖ పాత్రికేయుడు గిరిజననేతరుడికి భవనం అప్పగించారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ వార్డ్ మెంబర్ పేరుతో నిర్మించిన స్థిరాస్తిను పంచాయతీ రికార్డులలో రెవెన్యూ రికార్డులలో బహుళహంతస్తులు నమోదు చేసి ప్రభుత్వ రాయితీలను రద్దు చేయాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

వాల్ట చట్టం ప్రకారం బోరుబావి అనుమతి లేకుండా, బహుళహంతస్తు డూప్లెక్స్ ప్రభుత్వా అనుమతి లేకుండా గ్రామపంచాయతీ అధికారులు ముడుపులకు ఆశించి బినామీలకు ప్రోత్సహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. బౌల అంతస్తు భవన నిర్మాణానికి రెవెన్యూ అనుమతులు భూ మార్పిడి ధృవపత్రాలు లేకుండానే స్థానిక రెవెన్యూ అధికారులు కూడా బినామీ అక్రమ నిర్మాణాలకు అండ దండాలు అందిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయితీ రెవెన్యూ అధికారులకు మభ్యపెడుతున్న బినామీ గిరిజననేతరూలు స్థానిక పాలకులేనని పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు. కొండకాపుల భూములను ప్రభుత్వ అనుమతి లేకుండా క్రయవిక్రయాలు జరుగుతూ



భూదందలు సాగుతున్నాయని, అక్రమ బినామీ నిర్మాణం చేపడుతున్నారని స్థానిక గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రహస్య ఒప్పందాలతో అక్రమ బినామీ నిర్మాణానికి పునాదులు వేస్తున్నారని స్థానిక గిరిజనులు మండిపడుతున్నారు. ఎండపల్లి వలస ప్రధాన రహదారిలో నిర్మాణం చేపడుతున్న ఎండపల్లి శ్యామల అక్రమ బినామి నిర్మాణం పై పూర్తిస్థాయిలో దర్యాప్తు విచారణ అనంతరం నోటీసులు జారీ చేసి అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలుపుదల చేయాలని పలువురు హెచ్చరిస్తున్నారు. లేనియెడల ఏజెన్సీ సివిల్ సబ్ జడ్జి కోర్టులో సైతం ఆశ్రయిస్తామని స్థానిక గిరిజనులు హెచ్చరిస్తున్నారు. వివరణ. గ్రామపంచాయతీ అధికారులకు వివరణ కోరగా పూర్తిస్థాయిలో విచారణ జరిపించి అనుమతి పత్రాలు పొంది ఉన్నారో లేదో తెలుసుకుంటామని వారు తెలిపారు. రెవెన్యూ అధికారులకు వివరణ కోరగా ప్రభుత్వా అనుమతి కొరకు ఎటువంటి దరఖాస్తులు పెట్టుకోలేదని రెవెన్యూ శాఖ అధికారులు స్పష్టం చేశారు.

# గిరిజనుల మధ్య జనసేన ఆవిర్భావ దినోత్సవం



## నందిగరువు గ్రామంలో పవన్ కళ్యాణ్ పర్యటన

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మార్చి13:** జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈసారి గిరిజనుల మధ్య నిర్వహించేందుకు పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. పార్టీ శ్రేణులకు ఇచ్చిన పిలుపు మేరకు గ్రామ స్థాయిలో జరిగే వేడుకల్లో ఆయన స్వయంగా పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో శనివారం పాడేరు నియోజకవర్గంలోని నందిగరువు గిరిజన గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ముందుగా ఓనూరు కూడలి వద్ద జనసేన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రారంభించనున్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం జన్మన్ పథకం (ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్) మరియు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ (మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం) ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో చేపట్టిన రహదారి నిర్మాణ పనులను పరిశీలించనున్నారు.పీఎం జన్మన్ పథకం నిధులతో ఓనూరు కూడలి నుంచి నందిగరువు గ్రామం వరకు నిర్మించిన 2.4 కిలోమీటర్ల రహదారిని ఆయన కాలి నడకన పరిశీలిస్తూ నాణ్యతా ప్రమాణాలను తనిఖీ చేయనున్నారు. మార్గమధ్యంలో గిరిజనులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోనున్నారు. అనంతరం "అడవితల్లి బాట" కార్యక్రమం ద్వారా నిర్మాణం పూర్తయిన రహదారులను ప్రారంభించనున్నారు.తదుపరి నందిగరువు గ్రామ ప్రజలతో జరిగే మాటామంతి కార్యక్రమంలో పాల్గొని వారి అభిప్రాయాలను తెలుసుకోనున్నారు. అనంతరం గిరిజనులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఆనాటి వైభవం ఏమాయేనో,,!



## వార్డులో కనిపించని ఐక్యత మొక్కుబడిగా కార్యక్రమాలలో పాల్గొని మమా అనిపిస్తున్న వైనం

**విశాఖ తూర్పు,పెన్ పవర్, మార్చి 13:** తూర్పు నియోజకవర్గం 13వ వార్డు వైఎస్ఆర్సిపిలో లోపిస్తున్న నాయకత్వం, ప్రజా సమస్యలను పక్కనపెట్టి హంగులు ఆర్భాటాలకే ప్రాధాన్యతనిస్తూ పార్టీ కార్యక్రమాలకు మొక్కుబడిగా హాజరవుతూ అంటి ముట్టనట్టు వ్యవహరిస్తున్న కొందరు. గతంలో పార్టీ నిర్వహించే ఏ కార్యక్రమాలైనా మొదటి ప్రాధాన్యత 13 వ వార్డు నుండే ప్రారంభమయ్యేవి, ఇప్పుడు ఆ వైభవం ఏమయింది ! పార్టీ పరంగా బలం పుంజుకుంటున్నప్పటికీ వార్డులో పార్టీ నాయకత్వం లోపం వ్యక్తిగత కారణాల కారణంగా ఐక్యత లేక పార్టీ మనుగడ వార్డులో కష్టతరంగా మారింది.వాస్తవం కొందరికి ఇబ్బందిగా మారిన వాస్తవం వాస్తవమే కదా ! పార్టీ నాయకత్వంలో మార్పులు కావాలని కొందరు మాకే కావాలని కొందరు వ్యక్తిగత కారణాలు చూపిస్తూ కొందరు పార్టీకి దూరంగా ఉంటున్న సంగతి పార్టీ గుర్తించినప్పటికీ అధిష్టానం చేస్తల్లుడిగి చూస్తుంది. ఇది"సమన్వయ లోపమా సహకార లోపమా" అన్నది పార్టీ అధిష్టానం గుర్తించి చర్యలు చేపట్టినట్లయితే పార్టీ పూర్వపు వైభవం సంతరించుకొనే అవకాశం లేకపోలేదు. వార్డు నాయకత్వాన్ని బలోపేతం చేయాలనే కొందరికి ఉన్న సహకారం లేక మిన్నకుండిపోతున్నారు. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం వార్డు పరిస్థితులను గమనించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కొందరు పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు కోరుతున్నారు.



## డ్రగ్స్ వద్దు బ్రో పోస్టర్ ఆవిష్కరించిన సినీ నటి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. మార్చి 13:** శ్రీకాకుళం పట్టణంలోని పాలకొండ రోడ్డులో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేసిన సినీ నటి రెజీనా కసాండ్రాతో కలిసి మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు శ్రీకాకుళం టూ టౌన్ పోలీసులు. "డ్రగ్స్ వద్దు బ్రో", "నారీ శక్తి", "శక్తి యాప్" పోస్టర్లను సినీ నటి రెజీనా కసాండ్రా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. సమాజంలో డ్రగ్స్ వినియోగాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా ఆపద సమయంలో శక్తి యాప్ ద్వారా పోలీసు వారి సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మి, పోలీసు సిబ్బంది , యువత పాల్గొన్నారు.

## విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

- విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యం
- ప్రధానోపాధ్యాయుల సమావేశంలో జేసీ వెల్లడి





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. మార్చి 13** : విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని జె.సి. యశ్వంత్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. విద్యార్థులలో కనీస విద్యా సామర్థ్యాలను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. స్థానిక డీవీఎం ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుల స్థాయీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి జె.సి. ముఖ్యఅతిథిగా పాల్గొని, విద్యావ్యవస్థలో తీసుకురావాల్సిన మార్పులు, పాఠశాలల అభివృద్ధిపై దిశానిర్దేశం చేశారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం, 'నాడు-నేడు' పనుల పురోగతి, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు వంటి పలు అంశాలపై సమీక్షించారు. రాబోయే వార్షిక పరీక్షల దృష్ట్యా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని హెచ్.ఎం.లకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు, పరిశుభ్రత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి పి.బ్రహ్మాజీ రావు, మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు మరియు విద్యా కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కవయిత్రి ఆతుకూరి మొల్ల జయంతి వేడుకలు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్,పార్వతీపురం. మార్చి 13** : తెలుగు సాహితీ వనంలో రామాయణాన్ని మధురంగా అందించిన మహాకవి ఆతుకూరి మొల్ల జయంతి వేడుకలు పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. రాష్ట్ర డైరెక్టర్ ఆదేశాల మేరకు, స్థానిక బీసీ సంక్షేమ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10:00 గంటలకు ఈ రాష్ట్ర స్థాయి వేడుక నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి బీసీ సంఘ నాయకులు కురిటి యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి, మొల్ల గారి చిత్రపటానికి పుష్పాలంకరణ చేసి, దీప ప్రజ్వలన చేశారు. సామాన్య కుటుంబంలో జన్మించి, పట్టుదలతో రామాయణాన్ని సరళమైన తెలుగులో రచించి అక్షర రూపం ఇచ్చిన మొల్ల గారు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. జిల్లా బీసీ సంక్షేమ అధికారి పర్యవేక్షణలో ఈ వేడుకలు జరిగాయి. కార్యాలయ సిబ్బంది మరియు వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొని మొల్ల గారికి ఘన నివాళులర్పించారు.

సామాజిక చైతన్యంలో కవుల పాత్రను, ముఖ్యంగా మహిళా కవయిత్రుల గొప్పతనాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇ. అప్పన్న కార్యాలయ సిబ్బంది మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆయుర్ జీవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు



**110 మందికి ఉచిత వైద్య పరీక్షలు క్యాన్సర్‌పై అవగాహన**

**విశాఖ, మార్చి 13 (పెన్ పవర్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయుర్ జీవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జండా చెట్టు కమ్యూనిటీ హాల్‌లో మెగా మెడికల్ క్యాంపు మరియు క్యాన్సర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ మెడికల్ క్యాంపులో ప్రజలకు క్యాన్సర్‌కు సంబంధించిన పాప్ స్మియర్ పరీక్ష, ఈసీజీ, షుగర్ టెస్ట్, బీపీ చెక్-అప్ వంటి పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, డాక్టర్ల పర్యవేక్షణలో అవసరమైన మందులను అందజేశారు. అదేవిధంగా సిప్లా కంపెనీ సహకారంతో ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని పరీక్షించే ప్రత్యేక పరీక్షలను కూడా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా ప్రెసిడెంట్ ఎల్. శ్రీనివాస్ మరియు కే. ప్రభుదాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్. శ్రీనివాస్ మాట్లాడుతూ, క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమని అన్నారు. ఇలాంటి వినూత్నమైన మెగా మెడికల్ క్యాంపును నిర్వహించిన ఆయుర్ జీవ ఫౌండేషన్ ఫౌండర్ ఎస్. సుబ్బలక్ష్మిని అభినందించారు. ముఖ్యంగా ఊపిరితిత్తుల పరీక్షలను నిర్వహించడం అరుదుగా జరుగుతుందని, అలాంటి సేవలను జండా చెట్టు ప్రాంత ప్రజలకు అందించడం అభినందనీయమని తెలిపారు.

కే. ప్రభుదాస్ మాట్లాడుతూ, ఈ క్యాంపు ద్వారా సుమారు 110 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ప్రజలకు ఈసీజీ వంటి ముఖ్యమైన పరీక్షలు అందించడం గొప్ప సేవగా పేర్కొంటూ ప్రాంత ప్రజల తరపున ఆయుర్ జీవ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఆయుర్ జీవ ఫౌండేషన్ అధ్యక్షురాలు ఎస్. సుబ్బలక్ష్మి మాట్లాడుతూ, క్యాంపు విజయవంతం కావడానికి సహకరించిన అతిథులు, సిప్లా కంపెనీ ప్రతినిధులు మరియు వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే క్యాన్సర్ బారిన పడకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సరైన ఆహారం మరియు సమయానుకూలంగా చేయించుకోవాల్సిన పరీక్షల గురించి ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా ఎల్. శ్రీనివాస్, కే. ప్రభుదాస్ మరియు వైద్యుల చేతుల మీదుగా క్యాన్సర్ నివారణకు సంబంధించిన హెచ్‌పీవీ వ్యాక్సిన్ అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఆయుర్ జీవ ఫౌండేషన్ అధ్యక్షురాలు ఎస్. సుబ్బలక్ష్మి, ఏరియా ప్రెసిడెంట్ ఎల్. శ్రీనివాసరావు, ప్రభుదాస్, ఫౌండేషన్ సభ్యురాలు టీ. పవిత్ర, మెడికవర్ ఆర్గనైజర్ డి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## హుకుంపేట సర్పంచ్ మీ సేవలు అభినందనీయం అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం.

- హుకుంపేట సర్పచ్ ను సన్మానించిన అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం.



**హుకుంపేట పెన్ పవర్ మార్చి 13:** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం. రానున్న ఏప్రిల్ 2 తేదీ తో సర్పంచుల పదవీకాలం ముగిస్తున్న తరుణంలో హుకుంపేట పంచాయతీ సర్పంచ్ సమ్మెడా వెంకట పూర్ణిమ సేవలను గుర్తించిన అరుకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం దుశాల్వతో సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సర్పంచ్ గా గత ఐదు సంవత్సరాలుగా హుకుంపేట పంచాయతీకి ఆమె. విశ్లేషమైన సేవలు అందించారని అన్నారు అంతేకాకుండా రాబోయే రోజుల్లో రాజకీయాల్లో బలంగా ఎదగాలని ఆమెను దీవించారు. దీంతో ఆమె హృదయపూర్వకంగా కృతజ్ఞులను తెలిపారు

# వార్డ్ లో అభివృద్ధి పనులు శరవేగం



**గాజువాక :పెన్ పవర్ ,మార్చి 13** జీవీఎంసీ 66 వార్డులో ఇందిరా కాలనీ అజీమాబాద్ నందు సుమారు 20 లక్షల రూపాయలతో గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ కృషితో సిసి రోడ్లు, సిసి డ్రైనేజీలు వేయడం జరుగుతుందని , సిసి రోడ్లు డ్రైన్లు పనులు పరిశీలించడానికి 66 వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ పనులను పరిశీలించారు.స్థానిక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ నాయకత్వంలో గాజువాక సంక్షేమం , అభివృద్ధిలో ముందుకు దూసుకు వెళ్తుందని ప్రజలు ఏ సమస్య చెప్పిన వెంటనే పరిష్కారం చేస్తున్నారని కితాబు నిచ్చారు . శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను వెంటనే పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో 66 వార్డు మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు స్వర్ణపుడి సత్యనారాయణ, వార్డ్ తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడు ఆన్సర్ వల్లి, వార్డ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సాదురావ్ , స్థానిక ప్రజలు సిలార్ ,మదీనావళి, రాజు, అప్పారావు ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 69వ వార్డు అభివృద్ధి వివరించిన కార్పొరేటర్ గోవిందరెడ్డి

**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,మార్చి 13 :**జీవీఎంసీ 69వ వార్డు ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి అన్నారు . రాజకీయ నాయకుడిగా ప్రజలు సమస్యలతో తన వద్దకు వచ్చిన ప్రతి సమస్యను పరిష్కారించడానికి ప్రయత్నించాను అన్నారు .

హరిజన జగ్గన్నపాలెం ప్రాంతంలో చిన్న వర్షం పడినా గ్రామంలోకి వరద నీరు వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని చెప్పారు. 2021లో బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆ సమస్యను పరిష్కరించేందుకు ప్రణాళిక రూపొందించి, వరదనీరు గ్రామంలోకి రాకుండా సరైన డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేసి నీటి ప్రవాహాన్ని మళ్లించామని తెలిపారు. వార్డు పరిధిలో ఆసుపత్రి సదుపాయాలు, వీధి దీపాలు, రహదారులు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తె. కార్పొరేటర్‌గా తనవంతు కృషి చేసి 69వ వార్డును మంచి అభివృద్ధి దిశగా తీసుకువెళ్లామని ,ఈ సందర్భంగా మార్చి



15వ తేదీ సాయంత్రం 3 గంటలకు భారీ ర్యాలీ మరియు అభివృద్ధి ఉత్సవాన్ని నిర్వహించన్నామని అనంతరం భోజన విందు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం అందరూ అహ్వానిస్తున్నామని మీడియా ప్రతినిధులు సమావేశం తెలిపారు .

## అన్నదాత సుఖీభవ 3వ విడత నిధుల విడుదల: రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం - కిమిడి కళావెంకటరావు

**చీపురుపల్లి, పెన్ పవర్ మార్చి 13:**ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'అన్నదాత సుఖీభవ' పథకం కింద మూడవ విడత నిధులను విడుదల చేసి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతుల కుటుంబాల్లో వెలుగులు నింపారని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు, చీపురుపల్లి శాసనసభ్యులు లికిమిడి కళావెంకటరావు లి పేర్కొన్నారు.

ఈరోజు పెనుబర్తి జంక్షన్‌లోని ఖా= కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా లికిమిడి కళావెంకటరావు మరియు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి లికిమిడి రామ్ మల్లిక్ నాయుడు లి పాల్గొని, మూడవ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు.

**ఈ సందర్భంగా కళా వెంకటరావు మాట్లాడుతూ:**

- రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అత్యంత పారదర్శకంగా అమలు చేస్తోంది.
- ఇప్పటికే రెండు విడతల్లో రైతులకు రూ. 14,000 అందించగా, నేడు మూడవ విడతగా మరో రూ. 6,000 నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది.
- దీంతో ఏడాది కాలంలోనే ఒక్కో రైతుకు ప్రభుత్వం తరపున మొత్తం రూ. 20,000 ఆర్థిక సాయం అందించి, రైతు పక్షపాత ప్రభుత్వమని నిరూపించుకుంది.
- అన్నదాతల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం మరిన్ని విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోబోతోందని వారు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు పైల బలరాం గరివిడి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సురేష్ బాబు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతు సోదరులు పాల్గొన్నారు.



## పోక్సో కోర్టులో ఈనెల 31న కోర్టు ఆస్తుల బహిరంగ వేలం

**విజయనగరం, మార్చి 13:**విజయనగరం జిల్లా పోక్సో కోర్టులో వివిధ క్రిమినల్ కేసులకు సంబంధించి ప్రభుత్వం జప్తు చేసిన ఆస్తులు (వివిధ రకాల మొబైల్ ఫోన్లు) విక్రయానికి ఈనెల 31వ తేదీన బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు కోర్టు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు స్వాధీనం చేసుకున్న ఈ వస్తువులను మార్చి 31వ తేదీ సాయంత్రం 4:30 గంటలకు బహిరంగ కోర్టు ప్రాంగణంలోనే వేలం వేయనున్నారు. ఆసక్తి గల వ్యక్తులు నిర్ణీత సమయంలోగా వేలంలో పాల్గొనవచ్చునని అధికారులు సూచించారు. వేలానికి సంబంధించి ఇతర వివరాల కోసం విజయనగరం పోక్సో కోర్టు కార్యాలయంలో సంప్రదించవచ్చు.

## ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రభుత్వ ధ్యేయం :ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు



**చీపురుపల్లి పెన్ పవర్ మార్చి13.**
చీపురుపల్లినియోజకవర్గ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటిని పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చీపురుపల్లి శాసనసభ్యులు శ్రీ కిమిడి కళావెంకటరావు పేర్కొన్నారు. శనివారం చీపురుపల్లిలోని తన కార్యాలయంలో ఆయన గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా పింఛన్ల మంజూరులో సాంకేతిక సమస్యలు. తాగునీరు మరియు డ్రైనేజీ సమస్యలు. రైతులకు సంబంధించిన సాగునీటి ఇబ్బందులు. వ్యక్తిగత సహాయం మరియు ఆరోగ్య శ్రీ సమస్యలపై ప్రజలు వినతులు అందజేశారు.

ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే కళావెంకటరావు అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. నిబంధనల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలని, సమస్యల పరిష్కారంలో జాప్యం వహించకూడదని అధికారులను ఆదేశించారు.

ఎమ్మెల్యే కళావెంకటరావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పాలనలో ప్రజలు పడ్డ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను చేరవేసేలా కృషి చేస్తోంది. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నేను నిరంతరం అందుబాటులో ఉంటాను. ప్రతి వినతిని పరిష్కరించే వరకు పర్యవేక్షిస్తాను అని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఆల్ మదీనా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ








**గాజువాక : పెన్ పవర్ ,మార్చి 13** :పారిశ్రామిక ప్రాంతం గాజువాక కణితి రోడ్ ఆల్ మదీనా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి ఆల్ మదీనా వెల్ఫేర్ అసోసియేషన్ పలు కార్యక్రమాలు చేపట్టి, ప్రజల మన్ననలు పొందుతుందని అన్నారు . ఆల్ మదీనా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా సుమారు వందమందికి రంజాన్ తోఫా అందజేశారు. మంచి కార్యక్రమాలు చేపట్టడానికి ఆల్ మదీనా వెల్ఫేర్ అసోసియేషన్లో మెంబర్షిప్ పొందిన వారు అందరూ కలిసి ఎవరికి తోచినంత విరాళాలు వేసుకుని ప్రతి నెల 1500/- ఆల్ మదీనా ఆసరా అని అందజేస్తున్నారు.బయట నుండి ఎటువంటి విరాళం తీసుకోకుండా ఆల్ మదీనా వెల్ఫేర్ సభ్యులు మాత్రమే తమ సొంత నిధులు పెట్టుకుని ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నారు. రంజాన్ తోఫా తో పాటు ఆల్ మదీనా వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రెటరీ ఇక్బాల్ సొంత నిధులుతో రంజాన్ తోఫా తో పాటు వంద రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్ద గవర్నమెంట్ ఖాజీ మౌలానా ఆల్జాన్ హబీబీ పాల్గొని ప్రత్యేకమైన ప్రార్థనలు చేసి పేదలకు రంజాన్ తోఫా అందజేశారు ఆల్ మదీనా వెల్ఫేర్ అసోసియేషన్ భవిష్యత్తులో మరెన్నో మంచి కార్యక్రమాలు చేపట్టాలని కోరుకున్నారు 66 వార్డ్ కార్పొరేటర్ ఇమ్రాన్ మాట్లాడుతూ ఆల్ మదీనా వెల్ఫేర్ అసోసియేషన్ స్థాపించిన రెండో సంవత్సరానికే ఇంత పెద్ద ఎత్తున సామాజిక బాధ్యతగా ప్రతి నెల 1500 రూపాయలు ఆల్ మదీనా ఆసరా తో రంజాన్ తోఫా అందించడం చాలా సంతోషకరమైన విషయం ఈ కార్యక్రమం విజయవంతం అవడంలో షఫీ ఫైజల్ రెహమాన్ కీలక భూమిక పోషించారు ఆల్ మదీనా వెల్ఫేర్ అసోసియేషన్ కి సహాయ సహకారాలు అందిస్తున్న మీడియా మిత్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి హాజరైన అస్మతాలి మాట్లాడుతూ ఆల్ మదీనా వెల్ఫేర్ అసోసియేషన్ సామాజిక బాధ్యతతో అనేకమైన కార్యక్రమాలు చేస్తున్న సభ్యులకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ఖాజీ హాలీజన్ హబీబీ, 66వ వార్డు కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్, ఫైజల్ రెహమాన్, అబ్దుల్ హమీద్ ఖాన్ అక్షర సాగరమ్ పత్రిక ఎడిటర్, అస్మత్ అలీ, ఎండి ఇక్బాల్, రబ్బాని, కరీం, దిలావర్, సికందర్, అలీ రాజా, లతీఫ్, తాజుద్దీన్, అబ్బాస్, బషీర్ తదితరులు పాల్గొన్నారు .






## తాజంగి కేజీబీవీ లో ప్రవేశాలకు ఆహ్వానం.

✷ ప్రిన్సిపాల్ కె. సుమ మాధురి.



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 13.** అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలం, తాజంగి కస్తూరిబా గాంధీ 6వ. తరగతి నుండి 11వ. తరగతి వరకు ప్రవేశాలకు ఆహ్వానం పలుకుతున్నట్లు కేజీబీవీ ప్రిన్సిపాల్ కే .సుమా మాధురి తెలిపారు. శుక్రవారం నాడు మాట్లాడుతూ 6వ తరగతి కి గాను 40 సీట్లు, 7వ తరగతి2 సీట్లు 9వ. తరగతి 1 సీటు, 10వ. తరగతి 02 సీట్లు, 11వ. తరగతి 40 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈనెల 12వ తేదీ నుండి ఏప్రిల్ ఒకటో తేదీలోగా అప్లై చేసుకోవాలి అన్నారు. మంచి గుణత్మకమైన విద్య, ఉచిత వసతి, పోషకాహారం, ఉచిత పుస్తకాలు, యూనిఫామ్, బ్యాగులు, బూట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే అత్యధిక కంప్యూటర్ ల్యాబ్ మరియు లైబ్రరీ సదుపాయం, ఆటలు మరియు యోగ, ఆకర్షనీయమైన తరగతి గదులు, 24 గంటల పర్యవేక్షణతో విద్యార్థులను చూసుకోవడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని, లేదా ప్రిన్సిపాల్ ఫోన్ నెంబర్ 9908085081, 949354 22 24 నంబర్లకు నేరుగా సంప్రదించవచ్చును అన్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నూనె గింజల పంట ల సాగులో ఒకరోజు శిక్షణా కార్యక్రమం.





**చింతపల్లి పెన్ పవర్ మార్చి 13.**నూనె గింజల పంటల సాగులో మెలకువలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం చింతపల్లిలో నిర్వహించారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ హైదరాబాద్ సహకారంతో గిరిజన ఉప ప్రణాళిక క్రింద ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అనకాపల్లి ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ సమన్వయకర్త, ప్రధాన శాస్త్రవేత్త విస్తరణ విభాగం అధికారి డాక్టర్ ఉమామహేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయానికి ప్రాధాన్యతనిస్తూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ప్రాంతాలలో పంటలు ఉత్పత్తి మరియు ఉత్పాదకత పెంచడానికి శిక్షణ కార్యక్రమాలను అలాగే ప్రదర్శన నిర్వహించడానికి గిరిజన ఉప ప్రణాళిక ద్వారా గట్టి ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే నూనె గింజల పంటల సాగులో మెలకువలు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఎలమంచిలి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నుంచి హాజరైన ప్రధాన శాస్త్రవేత్త అధిపతి డాక్టర్ ఎం జి బి ఎస్ కుమారి నువ్వుల పంట సాగులో రైతులకు మెలకువలను వివరించారు. వలసల పంట సాగుపై మెలకువలను చింతపల్లి శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేష్ బాబు రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న పలు రాయితీలు మరియు పథకాల ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజ్మా పంట సాగులో మెలకువలను వివరించారు అలాగే వేరుశనగ పంట సాగుపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ స్థానం శాస్త్రవేత్త పి జోగారావు, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ పి బాల భూషణ్ రెడ్డి, విజయ వాహిని ట్రస్ట్ డాక్టర్ అప్పలరాజు, లంబసింగి ట్రైబల్ ఫార్మర్ ఆర్గనైజేషన్ అప్పలమ్మ చింతపల్లి మండలానికి చెందిన వివిధ గ్రామాల రైతులు సుమారు 80 మంది వరకు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రిక్ వెహికిల్స్ సాంకేతికతపై అవగాహన కార్యక్రమం





**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,మార్చి 13** విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆటోనమస్ లోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ వెహికిల్స్ అంశంపై అవగాహన కార్యక్రమం అతిథి ఉపన్యాసం తో ప్రారంభించారు . ద్వితీయ ,తృతీయ సంవత్సరం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ముఖ్య అతిథిగా అథాలా ఇండస్ట్రియల్ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నం సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డి. ప్రదీప్ కుమార్ రెడ్డి పాల్గొని ఉపన్యాసం ఇచ్చారు. ఎలక్ట్రిక్ వాహనాల ప్రాథమిక అంశాలను వివరించడంతో పాటు బ్యాటరీలు, ఎలక్ట్రిక్ మోటార్లు, పవర్ ఎలక్ట్రానిక్స్, ఛార్జింగ్ వ్యవస్థలు, కంట్రోల్ యూనిట్లు వంటి ముఖ్య భాగాలు ఎలా పనిచేస్తాయో వివరించారు. ప్రతి ఉపవ్యవస్థ వాహనాల సమర్థవంతమైన పనితీరుకు ఎలా దోహదపడుతుందో కూడా తెలియజేసి విద్యార్థులకు ఎలక్ట్రిక్ వాహనాల సాంకేతికతపై బలమైన అవగాహన కల్పించారు.

విద్యార్థులు ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగంలో వేగంగా జరుగుతున్న అభివృద్ధి, పర్యావరణహిత రవాణా వ్యవస్థలు మరియు భవిష్యత్తులో ఉన్న ఉద్యోగావకాశాలు గురించి విలువైన సమాచారం పొందారు. అనంతరం నిర్వహించిన పరస్పర చర్చలో విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకొని వాస్తవ జీవితంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం గురించి మరింత అవగాహన పొందారు.

ఈ కార్యక్రమాన్ని డా. కె. వెంకటనాగరాజు సమన్వయం చేయగా, ఈఈఈ విభాగాధిపతి డా. పి. శేఖర్ మరియు అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను నూతన సాంకేతికతలపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రోత్సహించారు.

ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ డా. జె. సుధాకర్ , రెక్టర్ డా. వి. మధుసూదనరావు ఇటువంటి విజ్ఞానవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించిన విభాగాన్ని అభినందించారు. పర్యావరణహిత మరియు నూతన సాంకేతికతలైన ఎలక్ట్రిక్ వాహనాలపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యం... ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి..

**అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ మూడో విడత నిధుల విడుదల కార్యక్రమం లో పాల్గొన్న... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్..**




**కురుపాం, పెన్ పవర్, మార్చి 13 :** కురుపాం నియోజకవర్గ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం నాడు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం మూడవ విడత కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ & కురుపాం శాసనసభ్యురాలుతోయక జగదీశ్వరి పాల్గొన్నారు. నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యమని తెలిపారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాల ద్వారా రైతులకు ఆర్థికంగా బలమైన అండ అందిస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రూ.6,000, రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000 కలిపి మొత్తం రూ.20,000 మూడు విడతల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. కురుపాం నియోజకవర్గ పరిధిలో మొత్తం 39,084 మంది రైతు సోదర సోదరీమణులకు మూడో విడత కింద రూ.22,71,00,000 పంపిణీ చేయడం జరుగుతుందని, ఒక్కో రైతుకు రూ.6,000 చొప్పున ఖాతాల్లో జమ అవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతులతో కలిసి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రైతులను ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని వీక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతు సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. రైతు సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వాలు చరిత్రలో నిలవలేదని, గత ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు తగిన తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సాగుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు.

ఇప్పటికే రెండు విడతల్లో వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామని, ఇప్పుడు మూడో విడత నిధులను విడుదల చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందన్నారు. వ్యవసాయ పరికరాలను రాయితీలపై అందించడం, ప్రాజెక్టుల నిర్వహణకు నిధులు కేటాయించడం, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గ్రంథాలయ చైర్మన్ డొంకాడ రామకృష్ణ, ఏఎంసీ చైర్పర్సన్ కద్రక కళావతి, స్పెషల్ ఆఫీస్ కళ్యాణ్ చక్రవర్తి, అరకు పార్లమెంట్ రైతు అధ్యక్షులు దేవకోటి వెంకట నాయుడు, నియోజకవర్గ రైతు అధ్యక్షులు గురాన శ్రీరామ్ మూర్తి నాయుడు, రాష్ట్ర ట్రైకార్ బోర్డు డైరెక్టర్ పువ్వల లావణ్య, మాజీ ఏఎంసి చైర్మన్ రంజిత్ కుమార్, తదితరులు,మండల కన్వీనర్లు,వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## సివిల్ సప్లయ్ అధికారులు హోటల్స్ పై ఆకస్మిక దాడులు గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు 17 పట్టివేత



**గాజువాక :పెన్ పవర్ ,మార్చి 13**

పారిశ్రామిక ప్రాంతం గాజువాకలోని సివిల్ సప్లై అధికారులు పలు హోటల్స్ దాడులు నిర్వహించి డొమెస్టిక్ సిలిండర్లు పట్టుకున్నారు. పాత గాజువాక, ములగాడ, మల్కాపురంలో నిర్వహిస్తున్న హోటల్స్లో తనిఖీలు చేసి 17 డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. ఇన్చార్జ్ శ్రీహరి ఆధ్వర్యంలో ఆర్ఐలు, సిబ్బంది దాడులు నిర్వహించారు.ఐ ఓ సి ఎల్ – 4 ,బి పి సి ఎల్ – 5 , హెచ్ పి సి ఎల్ – 8, సంస్థలకు చెందిన 17 గృహ వినియోగ గ్యాస్ సిలెండర్లు స్వాధీనం చేసుకొని కె ఎస్ ఆర్ గ్యాస్ ఏజెన్సి కి అప్పగించమని అధికారులు తెలిపారు . డొమెస్టిక్ సిలిండర్లను వ్యాపార సంస్థల్లో వినియోగిస్తే సర్కిల్ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలన్నారు.

## రైతే రాజు అంటున్న కూటమి ప్రభుత్వం.

అన్నదాత సుఖీభవ. పీఎం కిషన్ కార్యక్రమంలో హాజరైన అరకు ఇంచార్జ్ మరియు విజయనగరం ఆర్టీసీ జోనల్ చైర్మన్ సియరి దొన్ను దొర



**హుకుంపేట పెన్ పవర్ మార్చ్ 13** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండల కేంద్రంలో గల మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో 13/3/2026న ప్రతి రైతు కుటుంబానికి అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం అరకు నియోజకవర్గం కి సంబంధించిన రైతులకు 33.21,42,000 రూ విడుదల చేయడం జరిగింది అలాగే ప్రతి రైతుకు'14 వేలు పిఎం కిషన్ లో కేంద్ర ప్రభుత్వం 6, వేలు సంవత్సరానికి మొత్తం 20,000 రూ ఆర్థిక సాయం అందజేస్తున్నాము, అని అన్నారు ప్రతి రైతు ఖాతాలో కేంద్ర రాష్ట్ర నిధులు జమ చేయడం జరిగిందిఅని ఈ యొక్క కార్యక్రమానికి. ముఖ్య అతిథిగా అరకు నియోజకవర్గ ఇన్చార్జి, మరియు విజయనగరం జోనల్ ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ సేవ్వేరి, ధోన్ను దొర మరియు అగ్రికల్చర్ సిబ్బంది ఏ డి ఏ మోహన్ రావు, ఏ వో సుధాకర్, మోహన్,ధనలక్ష్మి అరకునియోజకవర్గం సంబంధించి ఆరు మండలలు ఏ వో లు రైతులు సృజన ఉద్యోగస్తులు, కూటమి నాయకులు హుకుంపేట టిడిపి మండల అధ్యక్షులు శతక బొంజుబాబు, మాజీ కోపరేటివ్ డైరెక్టర్ శెట్టి లక్ష్మణుడు, రైతు అధ్యక్షులు మాట అప్పలకొండ, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పట్టే బోయిని శంకర్ నాయుడు, అరకు అసెంబ్లీ ఐటీడీ అధ్యక్షులు జన్ని వెంకటరమణ, హుకుంపేట పీసా మండల అధ్యక్షులు చప్పాలి శంకరరావు, అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు సిర్గం సూర్యకాంతం, జిల్లా కార్యదర్శి సాగర సత్యవతి టిడిపి ప్రధాన కార్యదర్శి బొడ్డ శ్యామ్, శోభకోట సర్పంచ్ శశి భూషణం నాయుడు,తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వంతల కోటేశ్వరరావు , క్లస్టర్ ఇంచార్జి కూడేలి,నూకరాజు, కో క్లస్టర్ ఇంచార్జ్. జన్ని. మత్యారాజు, గ్రామకంటఅధ్యక్షులు. కొర్ర నర్సింగరావు, సీదరి లక్ష్మణరావు గురుమూర్తి, జనసేన పార్టీ అధ్యక్షులు పడాల్, పిఎసిఎస్. కిలో దాస్, కూటమి సీనియర్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ లోక్ అదాలత్ నేడు కేసుల త్వరిత పరిష్కారానికి అవకాశం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 13 :**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలోని అన్ని న్యాయస్థానాల్లో 2026 మార్చి 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు తెలిపా రు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆ యన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ లోక్ అదాలత్‌లో న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న పలు రకాల కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉం దన్నారు. ముఖ్యంగా సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకింగ్ వ్యవహారాలు, మోటార్ ప్రమాదాల నష్టపరిహారం కేసులు, సెక్షన్ 138 నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం కింద ఉన్న కేసులు, బ్యాంకు మరియు మనీ రికవరీ కేసులు, ల్యాండ్ అక్విజిషన్ కేసులు పరిష్కరిం చుకోవచ్చని వివరించారు. అలాగే కార్మిక మరియు కుటుంబ తగాదాలు విడాకులు మినహా, పారిశ్రామిక వివాదాలు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులను కూడా ఈ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, పరస్పర అంగీకారంతో తమ కేసుల ను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

మరిన్ని వివరాల కోసం జిల్లా న్యాయ సేవాధికా ర సంస్థ, న్యాయ సేవా సదన్, విశాఖపట్నం కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. అదేవిధంగా 0891-2560414, 0891-25750 46 ఫోన్ నంబర్లకు కాల్ చేయవచ్చని, ఈమెయిల్ చిరునామాలకు సంప్రదించవచ్చని పేర్కొ న్నారు. ఇక మండల న్యాయ సేవా సంఘాలు భీమిలి, గాజువాక, అనకాపల్లి, నర్సీపట్నం, ఎలమంచిలి, చోడవరం, మాడుగుల, అరకు, చింతపల్లి, పాడేరు కేంద్రాల్లో కూడా వివరాలు తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు.

## కురుపాం ఎంపీడీఓ కార్యాలయంలో ఇన్‌చార్జ్ సబ్ కలెక్టర్ తనిఖీ....



**కురుపాం,పెన్ పవర్,మార్చి 13:** కురుపాం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని ఇన్‌చార్జ్ సబ్ కలెక్టర్ ఎస్. దిలీప్ చక్రవర్తి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు.

సచివాలయ మండల బృందంతో సబ్ కలెక్టర్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న వివిధ ప్రభుత్వ సర్వేల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన గడువులోగా సర్వేలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డిజిటల్ సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వాట్సాప్ గవర్నమెంట్' పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు చేపట్టిన కార్యక్రమాల తీరును ఆయన సమీక్షించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, సాంకేతికత ద్వారా సేవలు పొందేలా చూడాలన్నారు. భారత ప్రభుత్వ 'విజన్ 2047' ప్రణాళికలో భాగంగా మండల స్థాయి కార్యాచరణపై సమన్వయ బృందంతో చర్చించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికల సంసిద్ధత, సంబంధిత డాక్యుమెంటేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు ప్రతి అధికారి సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, సచివాలయ సిబ్బంది, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి జోరు మూడు సామాజిక భవనాల ప్రారంభం





దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 13 :**నగరంలోని 36వ వార్డులో ప్రజలకు ఉపయో గపడే విధంగా నిర్మించిన పలు సామాజిక భవ నాలను దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. స్థానిక కార్పొరే టర్ మేరీ జోన్స్ రాజు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రంగి రీజి వీధిలోని ఎస్సీ కాలనీ పూలమాంబ ఆలయం ఎదురుగా రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన సామాజిక భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే పోలమాంబ ఆలయం ఎదురుగా రెల్లి వీధిలో రూ.17 లక్షలతో నిర్మించిన సామాజిక భవనాన్ని కూడా ప్రారంభించారు. అదేవిధంగా గాంధీపేట ప్రాంతంలో సుమారు రూ.19 లక్షల వ్యయంతో నిర్మించిన మరో సామాజిక భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజ లకు అనుకూలంగా ఉండే ప్రాంతాల్లో సామాజిక భవనాలను నిర్మించామని తెలిపారు. 36వ వార్డు అభివృద్ధిలో ముందంజలో ఉండేందుకు స్థానిక కార్పొరేటర్ మేరీ జోన్స్ రాజు కృషి చేస్తు న్నారని ప్రశంసించారు. వార్డు పరిధిలో రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల అభివృ ద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు.

రానున్న రోజుల్లో కూడా ప్రజల ఆశీస్సులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, కూటమి సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన డాబా గార్డెన్స్‌లో క్లాసిక్ ప్రింటర్స్ ప్రారంభం





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 13 :**నగరంలోని 31వ వార్డులో తాగునీటి సరఫరా మెరుగుపర్చేందుకు రూ.17 లక్షల వ్యయంతో చేపట్టనున్న పైప్‌లైన్ పనులకు దక్షిణ నియోజక వర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. స్థానిక కార్పొరేటర్ బిపిన్ జైన్‌తో కలిసి సరస్వతి పార్క్ సమీపంలోని వినాయక ఆల యం వద్ద 300 ఎంఎం డయా పైప్‌లైన్ ఏర్పాటు పనులను ప్రారంభించారు. ఇటీవల వార్డు పర్యటనలో ఎమ్మెల్యే స్వయంగా ఈ ప్రాంతాన్ని పరిశీలించగా, పాత పైప్‌లైన్ కారణంగా తాగు నీటి సమస్యలు ఎదురవుతున్నాయని స్థాని కులు తెలియజేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే అధికారులకు సూచనలు ఇవ్వడంతో కొత్త పైప్‌లైన్ ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ 31వ వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నా యని తెలిపారు. ప్రజలకు అవసరమైన పనులు తమ దృష్టికి తీసుకువస్తే వాటిని ప్రాధాన్యంగా పూర్తి చేస్తామని చెప్పారు. గత ఎన్నికల్లో నియో జకవర్గ ప్రజలు భారీ ఆధిక్యతతో విజయం సాధించేలా చేసినందుకు వారికి నిరంతరం సేవ చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతరం డాబా గార్డెన్స్‌లోని శారదా వీధిలో ఏర్పాటు చేసిన క్లాసిక్ ప్రింటర్స్ సంస్థను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రింటింగ్ రంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ముగిసిన అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకుడు జీకేతో పాటు ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దొడ్డికొండలో పెళ్లి వేడుకలో వైకాపా నాయకుల సందడి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 13:**అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం దామనపల్లి పంచాయతీ పరిధిలోని దొడ్డికొండ గ్రామంలో జరిగిన పెళ్లి వేడుకలో వైకాపా నాయకులు సందడి చేశారు. జీకే వీధి మండల వైకాపా ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు సోదరి లాలి వివాహం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పెళ్లి వేడుకకు పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అలాగే జీకే వీధి, చింతపల్లి మండలాల ఎంపీపీలు బోయిన కుమారి, కోరాబు అనూషదేవి, వైస్ ఎంపీపీ దేముడు, వైకాపా రాష్ట్ర నాయకులు జల్లి సుధాకర్, మండల అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్ పాల్గొన్నారు. పెద్ద ఎత్తున మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాత్రికేయులు హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. తన సోదరి వివాహానికి హాజరై ఆశీస్సులు అందించిన వారందరికీ వైకాపా మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు కృతజ్ఞతలు తెలిపారు.

## విశాఖలో ఘనంగా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం






**విశాఖపట్నం, పెన్ పవర్, మార్చి 13 :** ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని శుక్రవారం విశాఖపట్నంలోని ఉమెన్స్ డిగ్రీ కాలేజ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర నిర్వహించారు. వారి ఆహ్వానం మేరకు పలువురు ప్రముఖులు, విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ అధ్యక్షురాలు జి.తనుజా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారులు ఏదైనా వస్తువు లేదా సేవల వల్ల నష్టపోయినట్లయితే వినియోగదారుల కమిషన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయడం ద్వారా న్యాయం పొందడంతో పాటు నష్టపరిహారం పొందవచ్చని తెలిపారు.

ప్రజలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.

సివిల్ సప్లైస్ విభాగం నుంచి వచ్చిన కళ్యాణి మాట్లాడుతూ ప్రజల్లో వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జాతీయ వినియోగదారుల దినోత్సవం, ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ లా కాలేజ్, ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సీత మాణిక్యం మాట్లాడుతూ విద్యార్థులు చైతన్యవంతులు అయితే కుటుంబం మొత్తం చైతన్యవంతమవుతుందని, ముఖ్యంగా మహిళలు చైతన్యవంతులైతే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.

వినియోగదారుల సంఘాల చైర్మన్ మర్రి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు బయట జంక్ ఫుడ్, స్ట్రీట్ ఫుడ్ ఎక్కువగా తినడం వల్ల వాటిలో కలిపే మోనో సోడియం గ్లూటామేట్ (టెస్టింగ్ సాల్ట్) వంటి పదార్థాల ప్రభావంతో అల్సర్, క్యాన్సర్, ఊబకాయం, కంటి చూపు మందగించడం వంటి ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, వినియోగదారుల సంఘాల సభ్యులు పాల్గొని వినియోగదారుల హక్కులపై అవగాహన పొందారు.

## అడవులలో మంటలు నివారణకు గిరిజనులు బాధ్యతాయుతంగా ఉండాలి




**చింతపల్లి/కొయ్యూరు,పెన్ పవర్, మార్చి 13:** ఎండల తీవ్రత పెరగడంతో అటవీ ప్రాంతాల్లో మంటలు వ్యాపించే ప్రమాదం ఎక్కువగా ఉన్నందున గిరిజనులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని చింతపల్లి ఫారెస్ట్ రేంజ్ అధికారి బి. అప్పారావు సూచించారు. ఆయన ఆదేశాల మేరకు స్థానిక అటవీశాఖ సిబ్బంది డౌనూరు సంతలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి సంతకు వచ్చిన గిరిజనులను సమీకరించి అడవుల్లో సంచరిస్తున్నప్పుడు అగ్గిపెట్టెలు, చుట్టలు, బీడీలు, సిగరెట్లు మండించి నిర్లక్ష్యంగా వేయరాదని సూచించారు. చిన్న నిర్లక్ష్యమే పెద్ద అటవీ అగ్నిప్రమాదాలకు కారణమవుతుందని తెలిపారు. కాఫీ తోటలు, జీడి తోటల వద్ద అగ్గి లైన్లు వేసుకునే సమయంలో జాగ్రత్తగా ఉండాలని, నిర్లక్ష్యం ప్రదర్శించకూడదని హెచ్చరించారు. అడవుల్లో మంటలు చెలరేగినప్పుడు వాటిని ఆర్పేందుకు అటవీశాఖకు ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే అటవీ ప్రాంతాలకు వేటకు వెళ్లడం, మండే వస్తువులు తీసుకెళ్లడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డౌనూరు సెక్షన్ సిబ్బంది పి. వరహాల బాబు (ఎఫ్‌బీఓ), వి. వినోద్ కుమార్ (ఎఫ్‌బీఓ), ఎం. సుమిత్ర (ఏబీఓ) పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పాడేరు పర్యటన విజయవంతానికి సన్నాహాలు



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మార్చి 13:**పాడేరు నియోజకవర్గంలో రేపు జరగనున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించేందుకు జనసేన పార్టీ విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు గ పాడేరులో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా చోడవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పీవీఎన్ఎస్ రాజు,పాడేరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర జానపద కళలు సృజనాత్మక అకాడమీ చైర్మన్ డాక్టర్ గంగులయ్య , మండలాల ముఖ్య నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు కలిసి రేపు జరగబోయే కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో పవన్ కళ్యాణ్ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు, ప్రజలతో జరగనున్న రచ్చబండ కార్యక్రమం, గ్రామ పర్యటన, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు. నేడు జరగనున్న ఈ పర్యటనకు పాడేరు ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు హాజరవుతారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉల్లి సీతారాం, అరకు పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ గొర్లె వీర వెంకట్, జీకే వీధి మండలం సోషల్ మీడియా అధ్యక్షులు కొయ్యం సిద్దు, జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే గణబాబు





పశ్చిమలో 9 మందికి రూ.5.66 లక్షల ఆర్థిక సాయం పంపిణీ

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, మార్చి 13 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు ప్రభుత్వం భరోసాగా నిలుస్తోంది. ఈ క్రమంలో ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి (
చెక్కులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు స్వయంగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు.
నియోజకవర్గంలోని 40, 58, 59, 60, 61వ వార్డులకు చెందిన 9 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.5,66,498 విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన ఆయన, పేద ప్రజలు వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందిస్తోందని తెలిపారు.
ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధానంగా భావిస్తూ ప్రతి అవసరమైన సమయంలో అండగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. వైద్య చికిత్స కోసం సహాయం అవసరమైన వారు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.
లబ్ధిదారుల వివరాలు జీవీఎంసీ 40వ వార్డు ఎమ్మండి జై కుమార్ రూ.1,25,566లు, 58వ వార్డు నాగిరెడ్డి లక్ష్మి రూ.39,637లు, 59వ వార్డు కలమటి యశ్వంత్ రూ.31,037లు, పంపన జ్యోతి రూ.31,421లు విశాఖ ముగతమ్మ రూ.91,062లు, పోగింటి రాణి రూ.57,411లు, 60వ వార్డు దాడిశెట్టి మంగ తాయారు రూ.52,658లు, షేక్ ఫాతిమా బీబీ రూ.34,895లు, 61వ వార్డు పట్టుగర్ల ఆనంద్ బాబు రూ.1,03,310లు అందజేశారు.
ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, అనారోగ్యం వల్ల ఎదురైన ఆర్థిక ఇబ్బందుల్లో తమకు అండగా నిలిచి సహాయం అందించిన ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే గణబాబుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వార్డుల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ
మరిన్ని వివరాలకు సంప్రదించండి
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఇనాం రైతులకు సుఖీభవ నిధులు జమకు కృషి: ఎమ్మెల్యే గంటా





**పద్మనాభం, పెన్ పవర్, మార్చి 13 :** మండలంలోని ఇనాం రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం నిధులు అందేలా కృషి చేస్తానని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా 810 మంది రైతులకు నిధులు జమ కాలేదని రైతులు తన దృష్టికి తీసుకువ చ్చారని, దీనిపై రెవిన్యూ మంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానన్నారు. పద్మనాభం గ్రామంలో జరిగిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ మూడో విడత నిధుల పంపిణీ కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వం పెట్టుబడి సాయంగా రూ.20 వేలును మూడు విడతల్లో అందించిం దన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగు తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ కూడా కార్యక్రమంలో పాల్గొని రైతుల కు ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్న దని పేర్కొన్నారు.
కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యే విద్యార్థులకు శ్రీరామరక్ష



ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, మార్చి 13 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గ ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) మల్కాపురంలోని జి.వి.ఎం.సి ఉన్నత పాఠశాలను సందర్శించి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధి కోసం పాఠశాల చేపడుతున్న కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు. పాఠశాల ఆవరణలో విద్య, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందించే పలు కార్యక్రమాలను ఎమ్మెల్యే పరిశీలించారు.

**డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం..**
పాఠశాల పరిసరాల్లో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన బ్యానర్లను ఎమ్మెల్యే గణబాబు పరిశీలించారు. సమాజంలో పెరుగుతున్న డ్రగ్స్ వ్యసనం యువత భవిష్యత్తును దెబ్బతీస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. ఈ అంశంపై విద్యార్థుల్లో చైతన్యం కల్పిస్తున్న ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.

**విద్యార్థుల సృజనాత్మకతకు వేదికగా ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ప్రదర్శన..**
పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ప్రదర్శనను ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యార్థులు రూపొందించిన చిత్రాలు, చేతిపనులు, కళాత్మక వస్తువులు ఆయనను ఆకట్టుకున్నాయి. చదువుతో పాటు కళాత్మక ప్రతిభను కూడా అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల ఆలోచనా శక్తి, సృజనాత్మకతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

**కళాకారుడు సుంకర చలపతి రావుకు సత్కారం..**
ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ సందర్భంగా ప్రముఖ చిత్రకారుడు, రచయిత, సీనియర్ జర్నలిస్ట్ 'కళారత్న' సుంకర చలపతిరావుని ఎమ్మెల్యే గణబాబు ఘనంగా సత్కరించారు. కళారంగం మరియు జర్నలిజం రంగాల్లో ఆయన చేస్తున్న సేవలు విశేషమని కొనియాడారు. యువతలో కళల పట్ల ఆసక్తి పెంచేందుకు ఇలాంటి వ్యక్తుల సేవలు ఎంతో అవసరమని తెలిపారు.

**పదవ తరగతి విద్యార్థులకు హాల్ టిక్కెట్ల పంపిణీ..**
త్వరలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే గణబాబు స్వయంగా హాల్ టిక్కెట్లు పంపిణీ చేశారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. క్రమశిక్షణతో కూడిన విద్యే విద్యార్థులకు శ్రీరామరక్ష అని ఆయన పేర్కొన్నారు.

**పర్సనల్ అడాప్టివ్ లెర్నింగ్ ల్యాబ్ పరిశీలన.**
విద్యార్థుల వ్యక్తిగత సామర్థ్యాలకు అనుగుణంగా డిజిటల్ విధానంలో బోధన అందించే పాల్ ల్యాబ్ పనితీరును ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించుకుంటూ విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. డిజిటల్ విద్యా విధానం ద్వారా విద్యార్థుల ప్రతిభ మరింత మెరుగుపడుతుందని ఆయన తెలిపారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ
పాఠశాలలో నిర్వహించిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఇన్వెస్టిట్యూర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నూతనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరిన విద్యార్థులకు స్కార్ఫ్‌లు ధరింపజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. విద్యార్థి దశ నుంచే సేవాభావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు.

**'రాజుల అభిరుచులు' ప్రత్యేక ప్రదర్శన ఆకట్టుకుంది..**
పాఠశాల ఆర్ట్ ఉపాధ్యాయులు రొక్కం మధుసూదనరావు సేకరించిన పురాతన నాణేలు, స్టాంపులు, కరెన్సీ నోట్ల ప్రదర్శనను ఎమ్మెల్యే ప్రత్యేకంగా సందర్శించారు. 'రాజుల అభిరుచులు' అనే థీమ్‌తో ఏర్పాటు చేసిన ఈ సేకరణను ఆయన అభినందించారు. చరిత్రపై విద్యార్థుల్లో ఆసక్తి పెంచేందుకు ఇలాంటి ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్లు త్రినాథ్, దివాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ కుమారి, ఉపాధ్యాయ సిబ్బంది, మల్కాపురం సీఐ అప్పారావు, వార్డు నాయకులు మజ్జి సోమేష్, శ్రీలక్ష్మి, శ్రీను, పోలిరెడ్డి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆర్‌వి నగర్ నూకాంబిక అమ్మవారు జాతర పోస్టర్ ఆవిష్కరణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మార్చి 13:**మండలంలోని ఆర్‌వి నగర్‌లో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ నూకాంబిక అమ్మవారు తీర్థ మహోత్సవ జాతరకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 18, 19, 20 తేదీల్లో మూడు రోజుల పాటు జాతరను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.జాతర సందర్భంగా భక్తుల కోసం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించేందుకు ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ సభ్యులు భారీ స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అరికట్ల అంజి, నాయుడు, అర్జున్, రాజారావు, దారబాబు, శెట్ట నాగేష్, నీలకంఠం, నూకంబిక యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మొల్ల జయంతి ఘనంగా నిర్వహించిన అనకాపల్లి జిల్లా పోలీసులు



**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 13 :** ప్రముఖ తెలుగు కవయిత్రి మొల్ల జయంతి వేడుకలను అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొని మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

**మొల్ల సాహిత్యం చిరస్మరణీయం..**
ఈ సందర్భంగా అదనపు ఎస్పీలు ఎం. దేవ ప్రసాద్, ఎల్. మోహనరావు మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో జన్మించిన మొల్ల తన అసాధారణ ప్రతిభతో తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. ముఖ్యంగా ఆమె రచించిన మొల్ల రామాయణం సాధారణ ప్రజలకు సైతం సులభంగా అర్థమయ్యే సరళమైన తెలుగులో ఉండటం వల్ల విశేష ఆదరణ పొందిందన్నారు.

**మహిళా సాధికారతకు స్ఫూర్తి..**
రాజపోషణ ఆశించకుండా భక్తి భావంతో మొల్ల చేసిన సాహిత్య సేవ నేటి తరానికి గొప్ప స్ఫూర్తి అని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారతకు ఆమె జీవితం ఆదర్శమని తెలిపారు..

**ట్యాంక్ బండ్‌లో మొల్ల విగ్రహం**
తెలుగు జాతి గర్వించదగ్గ కవయిత్రిగా మొల్లకు ప్రత్యేక స్థానం ఉందని, ఆమె విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌లో వద్ద సహా పలు ప్రధాన నగరాల్లో ప్రతిష్ఠించడం ఆమె సాహిత్య మహత్తును ప్రతిబింబిస్తోందని అన్నారు. ఆమె పట్టుదల, సాహిత్య సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

**పలువురు అధికారులు హాజరు..**
ఈ కార్యక్రమంలో డీఎస్పీ జీ.ఆర్.ఆర్. మోహన్, ఇన్‌స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, సేనం రమేష్, దేవుళ్ళు, పిల్లా రమేష్, ఎస్సైలు ప్రసాద్, రమణయ్యతో పాటు జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొని మొల్లకు పుష్పాంజలి ఘటించారు.

# పనసపల్లి గ్రామానికి తారు రోడ్డు, కల్వర్టులు మంజూరు చేయాలి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 13:** అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం పరిధిలోని పనసపల్లి గ్రామానికి తారు రోడ్డు మరియు కల్వర్టులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి ఆధ్వర్యంలో గ్రామస్తులు పాడేరు నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరిని కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పనసపల్లి గ్రామంలో 1960 సంవత్సరం నుంచి సుమారు 50కి పైగా ఎస్టీ (భగత) కుటుంబాలు నివసిస్తున్నాయి. వీరిలో ఎక్కువ మంది వ్యవసాయం, కూలీ పనులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. గ్రామం నుంచి ప్రధాన ఆర్అండ్‌బీ రోడ్డుకు సుమారు రెండు కిలోమీటర్ల దూరం మాత్రమే ఉన్నప్పటికీ సరైన రహదారి సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. 2012లో ఉపాధి హామీ పథకం కింద గ్రావెల్ రోడ్డు పనులు ప్రారంభించినప్పటికీ గ్రేడ్××× మెటల్ వేసి మధ్యలోనే పనులు నిలిచిపోయాయని గ్రామస్తులు పేర్కొన్నారు. అనంతరం వచ్చిన భారీ వర్షాలు, తుఫానుల కారణంగా ఉన్న అరకొర రహదారి, కల్వర్టులు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు.ముఖ్యంగా వర్షాకాలంలో గ్రామం బాహ్య ప్రపంచంతో సంబంధాలు పూర్తిగా తెగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డు సౌకర్యం లేకపోవడంతో అనారోగ్యానికి గురైనవారిని, గర్భిణీ స్త్రీలను, వృద్ధులను ఆసుపత్రులకు తరలించడం కష్టసాధ్యంగా మారిందని గ్రామస్తులు వివరించారు. అందువల్ల వెంటనే తారు రోడ్డు నిర్మాణంతో పాటు అవసరమైన చోట్ల కల్వర్టులు నిర్మించాలని కోరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి సమస్యను పరిశీలించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మనబడి మన బాధ్యత విద్య సదస్సులో గ్రామాన్ని దత్తత తీసుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు




**పెన్ పవర్, సాలూరు. మార్చి 13 :** పాచిపెంట మండలం కర్రివలసలో ఉన్న అప్పర్ ప్రైమరీ పాఠశాలకు గడిచిన యేడాది విద్యా కమిటీ చైర్మన్ గొర్రె జగదీశ్వరరావు ఎన్నికైయ్యాక విద్యా పరంగా తమ గ్రామాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పంతో గ్రామంలో ఏడవ తరగతి వరకు ఉన్న పాఠశాలను పదవ తరగతి వరకు పెంచేందుకు సంకల్పించి తమ గ్రామ విద్యార్దులకు ఉన్నత విద్యనందించాలని సంకల్పంతో మండల విద్యాశాఖ అధికారి దృష్టికి నాడు తీసుకేళ్లి తమ గ్రామములో 10వ తరగతి వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంజూరు చేయించాలని కోరారు. దీంతో ఆయన కృషి ఫలితముగా ప్రభుత్వం నుండి ప్రభుత్వం ఉన్నత పాఠశాల మంజూరు చేసింది. అయితే కర్రివలసలో పాఠశాలలో విద్యార్థులు తక్కువగా ఉన్నందున ఎంఈఓ వేరే గ్రామానికి తరలించడానికి ప్రయత్నం చేశారు. దీంతో విద్యా కమిటీ చైర్మన్ జగదీష్ పట్టుదలతో విద్యార్థులు తల్లిదండ్రులను ఒప్పించి ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను కర్రివలస ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు సంఖ్య పరంగా తమ గ్రామానికి మంజూరయ్యిన ఉన్నత పాఠశాలను విద్యార్థులు సంఖ్య తగినంత ఉన్నందున పాఠశాలను ఉన్నత పాఠశాలగా చెయ్యాలని, తమ గ్రామములో వ్యవసాయ కూలీలు మధ్యతరగతి రైతులు ఉన్నందున వారి పిల్లలను ఆర్థిక ఇబ్బందులు కారణంగా ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నారు. కావునా పేద విద్యార్థులు చదవడానికి సుదూర ప్రాంతాలకు వెళ్ళి చదువుకోవడానికి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తమ గ్రామంలో ఉన్నత విద్యందేలా పాఠశాలను ఏర్పాటు చేయ్యాలని కోరారు. అంతేకాక గ్రామస్థులంతా కలసి గ్రామంలో మనబడి మన బాధ్యత నినాదంతో గ్రామంలో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## బంగారు పిచ్చుకల పరిరక్షణకు కృషి చేయాలి

- పిచ్చుకలు గూడు పెట్టె గడ్డి ని కాపాడుకోవాలి
- పశుపక్ష్యాదులు కోసం నీరు అందుబాటులో ఉంచాలి
- కలుపు తీత రసాయనాలు నిషేధించాలి
- జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ





**సబ్బవరం మార్చ్ 13(పెన్ పవర్)**బంగారు పిచ్చుకల పరిరక్షణకు కృషి చేయాలి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం సబ్బవరం మండలం లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల విద్యా సంస్థలో ప్రిన్సిపాల్ సి హెచ్ కేశవరావు అధ్యక్షతన నిర్వహించిన పిచ్చుకల పరిరక్షణ కార్యక్రమంలో ముందుగా విద్యార్థులు బంగారు పిచ్చుకలను చూడటానికి పొలాల్లోకి వెళ్లి పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమావేసంలో ఆయన మాట్లాడారు. బంగారు పిచ్చుకలు పంటలను ఆశించిన క్రిమి, కీటకాలను ఆహారంగా తీసుకుని పంటలకు, తద్వారా మానవాళికి ఉపకరిస్తాయి అన్నారు. అలాగే పిచ్చుకలు గూడు పెట్టె గడ్డి ని కాపాడుకోవాలి అని వివరించారు. రసాయన క్రిమి సంహారక మందులు, రసాయన కలుపు తీత మందులు బంగారు పిచ్చుకలకు మరణానికి కారణం అయ్యాయి అని పేర్కొన్నారు.అందకే ముందుగా రసాయన కలుపు తీత మందులు నిషేధించాలి అని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పశుపక్ష్యాదులు కోసం నీరు అందుబాటులో ఉంచాలన్నారు . సమస్త జీవరాశినీ కాపాడుకోవాలి అని వివరించారు.
ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సి హెచ్ కేశవరావు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ పర్యావరణ హితంగా జీవించాలి అని కోరారు. తమ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, మొక్కలు పెంచడం కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగుతోంది అన్నారు. గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ ఇచ్చిన పర్యావరణ దినోత్సవాల కాలమానిని ఆధారంగా పర్యావరణ దినోత్సవాలు నిర్వహించుతామని ప్రకటించారు.
ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు డాక్టర్ పి రాంబాబు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## సానిటేషన్ వర్కర్లకు కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్





**విశాఖ తూర్పు, మార్చి 13 (పెన్ పవర్):**విశాఖ తూర్పు నియోజకవర్గంలోని 21, 22 వార్డుల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సానిటేషన్ వర్కర్లకు కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జీవీఎంసీ అధికారులు ఏర్పాటు చేశారు.
జీవీఎంసీ అధికారుల ఆహ్వానం మేరకు స్టేట్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ మరియు 35వ వార్డు అధ్యక్షుడు బుచ్చ రాము రెడ్డి, స్టేట్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ మరియు ఉత్తరాంధ్ర మహిళల కోఆర్డినేటర్ ఎం నాగలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా సానిటేషన్ వర్కర్లు విధులు నిర్వహించే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, శుభ్రత నిర్వహణలో పాటించాల్సిన విధి విధానాలు, ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో సానిటేషన్ వర్కర్ల పాత్ర ఎంతో ముఖ్యమని వారు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో నెల్లి కనకరాజు, జి గణేష్, ఎస్ విజయకుమార్, 21వ వార్డు తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షుడు వినయ్, 21వ వార్డు జనసేన పార్టీ వార్డు అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి కోర్స్ విద్యార్థులకు సువర్ణ అవకాశం.



**టిడిపి సీనియర్ నాయకుడు దేపూరు వెంగళయ్య.**

**చింతపల్లి పెన్ పవర్ మార్చి 13.** రాష్ట్ర ప్రభుత్వం 9వ. తరగతి విద్యార్థులకు ప్రవేశపెట్టిన బ్రిడ్జి కోర్స్ సువర్ణ అవకాశమని టిడిపి సీనియర్ నాయకుడు వేపూరి వెంగళయ్య అన్నారు. శుక్రవారం చౌడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు బ్రిడ్జి కోసం ప్రధానోపాధ్యాయులు నమ్మి సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిడిపి సీనియర్ నేత మాట్లాడుతూ 9 పరీక్షలు పూర్తి కాగానే పదవ తరగతి పాఠశాల విద్యా బోధన ప్రారంభిస్తారని దీంతో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. అదే మాదిరిగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు ముందుగా పదవ తరగతి పాఠ్యాంశాలను బోధించేందుకు ఈ బ్రిడ్జ్ కోర్సును ఏర్పాటు చేయడం ఆనందదాయకమని శుభ పరిణామం అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు చేపట్టినప్పుడే ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రాణించగలరని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ కొర్ర మధు, వైస్ చైర్మన్ కూడా హిమజ, పిఎస్ హెచ్ఎం సరమండ తిలక్ పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా అట్టలు పెన్నులు పంపిణీ

- పదో తరగతి పరీక్షలో మంచి ఫలితాలు సాధించాలి.
- మండల టీడీపీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్య.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 13.**మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరు మంచిగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని టిడిపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలో గల వివిధ పాఠశాలల విద్యార్థులు, విద్యార్థినిలకు సన్యాసమ్మ సంధ్య సొంత నిధులతో అట్టలు పెన్నులు ఉచితంగా పంపిణీ చేశారు. ముంచంగిపుట్టు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు బాలుర, బాలికలు2, పెదగుడ బాలురు పాఠశాల, కిలగడ బాలురు, బాలికల పాఠశాలలు, కేజీబీజీ పాఠశాల, బంగారుమెట్ట బాలికల పాఠశాలలో చదువుతున్న 222 మంది విద్యార్థులకు ఉచితంగా అట్టలు పెన్నులు సన్యాసమ్మ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. త్వరలో పదవ తరగతి పరీక్షకు సిద్ధపడుచున్న విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి, ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆమె ఆకాంక్షించారు. పరీక్షల్లో విద్యార్థులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. విద్యార్థి దశలో పదవ తరగతి పరీక్షలు అత్యంత కీలకమైనదని, విద్యార్థులంతా మంచి ఏకాగ్రతతో పరీక్షాలు రాయాలని, పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కోశాధికారి వంతాల జగదీష్, కూటమి నాయకులు వంతాల సుభాష్, చెట్టి నవీన్ కుమార్, పాంగి హరీష్, గౌరి శంకర్, సూర్యనారాయణ, తేజవతి, కెసమ్మ, బలరాం, మూర్తి, శ్రవణ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మరణించిన ఉపాధ్యాయుని కుటుంబానికి ఆర్థిక సహాయం.



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 13.**మండలంలోని ఇటీవల కాలంలో గుండెపోటుతో మృతి చెందిన దొంగలోయ ఉపాధ్యాయుడు అడపా పరమేశ్వరరావు కుటుంబానికి 2002 స్పెషల్ డిఎస్సి ఉపాధ్యాయులు ఆర్థికంగా ఆదుకున్నారు. శుక్రవారం స్పెషల్ డిఎస్సి ఉపాధ్యాయులు మృతుని కుటుంబాన్ని ఆయన స్వగ్రామంలో పరామర్శించారు. చింతపల్లి జీకే వీధి మండలాలకు చెందిన స్పెషల్ డిఎస్సి ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా నిధులను సేకరించి 46,500 నగదును మృతుడు భార్య క్రాంతి కుమారి కుమారుడు విజయ్ కి అందజేశారు. అనంతరం ఎంఈఓ పి. బి .వి.వి ప్రసాద్ని కలిసిన ఉపాధ్యాయులు మృతుని కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావలసిన రాయితీలన్నీ సకాలంలో వచ్చే విధంగా కృషిచేసి అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఆగిపోతున్న ఆర్టీసీ బస్సులు- ప్రయాణికులకు తప్పని అవస్థలు




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మార్చి13:** అసలే మన్యం ఆపై రవాణా సౌకర్యం అంతంత మాత్రం. ఇలాంటి ప్రాంతాల్లో నడిపే బస్సులు తరచూ ఆగిపోతుండడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా విశాఖపట్నం నుంచి సీలేరు భద్రాచలం మార్గంలో నడిచే బస్సులపై ఆంధ్ర, తెలంగాణ, ఒరిస్సా రాష్ట్రాల శివారు గ్రామాల ప్రజలు ఆధారపడి రాకపోకలు సాగిస్తున్నారు. ఈ మార్గంలో రహదారులు బాలేకపోవడం, ఘాట్ రోడ్లులో బస్సులు నడపడం అంత సులభం కాదు. అయినా ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు నడుపుతోంది. ఇలాంటి ప్రాంతాల్లో కండిషన్ లో ఉండే బస్సులను ఆర్టీసీ నడపాల్సి ఉంది. అయితే కండిషన్లో లేని బస్సులను నడపడం వల్ల అవి తరచూ ఘాట్ రోడ్లలో ఆగిపోతున్నాయి. తాజాగా గురువారం సాయంత్రం విశాఖపట్నం నుంచి సీలేరు వెళ్లాల్సిన బస్సు సీలేరు వెళ్లకుండానే జీకే వీధి సపర్ల మధ్యలో ఆగిపోయింది. రాత్రివేళ బస్సు ఆగిపోవడంతో ప్రయాణికులు రాత్రంతా జాగారం చేయాల్సి వచ్చింది. శుక్రవారం ఉదయం జీకే వీధి చేరుకున్న బస్ సుమారు నాలుగు గంటల పాటు అక్కడే ఉండిపోయింది. ఈ మార్గంలో కండిషన్లో ఉన్న బస్సులనే నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# సింహగిరిపై డిజిటల్ విప్లవం

**భక్తుల కోసం సెల్ఫ్ సర్వీస్ కియోస్క్‌లు ప్రారంభం**





**సింహాచలం, పెన్ పవర్, మార్చి 13 :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సింహాచలంలో భక్తుల సౌకర్యార్థం మరో కీలక డిజిటల్ అడుగు పడింది. సింహగిరికి స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు గంటల తరబడి టికెట్ కౌంటర్ల వద్ద క్యూలో నిలబడాల్సిన అవసరం లేకుండా, అత్యాధునిక సాంకేతికతతో "సెల్ఫ్ సర్వీస్ కియోస్క్" యంత్రాలను దేవస్థానం అందుబాటులోకి తీసుకువచ్చింది.
ఈ కొత్త వ్యవస్థ ద్వారా భక్తులు యంత్రంలో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి క్షణాల్లోనే దర్శన టికెట్లు పొందే సౌకర్యం కల్పించబడింది. దీంతో టికెట్ కౌంటర్ల వద్ద ఏర్పడే రద్దీ తగ్గి, భక్తులకు సమయం ఆదా అవుతుందని అధికారులు తెలిపారు.
ఈ అత్యాధునిక కియోస్క్ మెషిన్లను సామాజిక బాధ్యతలో భాగంగా కరూర్ వైశ్యా బ్యాంక్ దేవస్థానానికి విరాళంగా అందించింది. భక్తులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు ఈ సహకారం అందించినట్లు అధికారులు పేర్కొన్నారు.
భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సింహగిరిపై ఉన్న ప్రధాన ప్రదేశాల్లో ఈ కియోస్క్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా కొండపై ఉన్న బస్టాండ్ ప్రాంతం పి.ఆర్.ఓ కార్యాలయ ఆవరణ ఇక్కడ భక్తులు సులభంగా యంత్రాలను ఉపయోగించి దర్శన టికెట్లు పొందవచ్చు.
ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి జె.వెంకట్రావు మాట్లాడుతూ భక్తుల సౌకర్యమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. "సాంకేతికతను వినియోగించుకుని భక్తులకు ఒత్తిడి లేని, ప్రశాంతమైన దర్శన భాగ్యాన్ని కల్పించడమే మా లక్ష్యం. భవిష్యత్తులో కూడా భక్తుల సౌకర్యార్థం మరిన్ని వినూత్న డిజిటల్ సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కరూర్ వైశ్యా బ్యాంక్ ఉన్నతాధికారులు మురళీకృష్ణ ఎన్. డివిజనల్ మేనేజర్, మూర్తి హెచ్.ఎస్.ఎన్.వి.ఆర్. సీనియర్ మేనేజర్,తో పాటు దేవస్థానం అధికారులు, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామరాజు
మరియు ఇతర ఆలయ అధికారులు పాల్గొన్నారు.
సింహగిరికి విచ్చేసే భక్తులు ఈ డిజిటల్ కియోస్క్ సేవలను వినియోగించుకుని త్వరితగతిన స్వామివారి దర్శనం పొందాలని దేవస్థానం విజ్ఞప్తి చేసింది. ఈ కొత్త సాంకేతిక సేవలతో సింహాచలం దేవస్థానం భక్తులకు మరింత సౌకర్యవంతమైన దర్శన అనుభూతిని అందించేందుకు ముందడుగు వేసినట్లు అధికారులు తెలిపారు.

# గాలికొండ పంచాయితీ రోడ్ల మంజూరుకు వినతిపత్రాలు సమర్పణ

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 13:**గాలికొండ పంచాయితీలో రోడ్ల మంజూరు కోసం గూడెం కొత్త వీధి మండల ఎంపీపీ బోయిన కుమారి, గాలికొండ పంచాయితీ సర్పంచ్ కె. బుజ్జి బాబు కలిసి పాడేరులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు.వినతిపత్రంలో గాలికొండ గ్రామం నుంచి మెయింకోట గ్రామం వరకు రోడ్డు నిర్మాణం మంజూరుచేయాలని కోరారు. ముందు పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజును కలుసుకొని, ఆయనకు కూడా వినతిపత్రం సమర్పించారు. తరువాత, ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఇర్మియ గ్రామస్తులు తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.





On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com